



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
గురువారం 31 జులై 2025
పేజీలు 8

# జగన్‌రెడ్డికి పబ్లిసిటీ పిచ్చి

- అన్నదాతలకు అండగా టిడిపి ప్రభుత్వం
- రైతుల కళ్ళల్లో ఆనందం చూడటమే కూటమి లక్ష్యం
- ఇచ్చిన మాటపై నిలబడ్డ నాయకుడు చంద్రబాబు
- పొగాకు ప్రభుత్వం కొనుగోలు దేశచరిత్రలోనే ఇదే తొలిసారి
- పాత భవనాలకు రంగులు వేయడంపైనే జగన్ శ్రద్ధ
- కొత్త నిర్మాణాలపై పట్టించుకోని గత ప్రభుత్వం
- ఐదేళ్లలో హాస్టళ్ల మరమ్మతులకు నిధులివ్వని గత పాలకులు
- 13 నెలల కూటమి ప్రభుత్వంలో హాస్టళ్ల అభివృద్ధికి రూ.300 కోట్లు
- ప్రజలతో మమేకమై పని చేస్తున్న గొట్టిపాటి లక్ష్మి: మంత్రి స్వామి





దర్శి, మేజర్‌న్యూస్: అన్నదాతలకు అండగా టిడిపి ప్రభుత్వం ఉందని గోదావరి జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందని, అదే విధంగా ఆయిల్ ఫామ్ మామిడి రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుందని ఇచ్చిన మాటపై నిలబడిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబు విచ్చేస్తున్న నేపథ్యంలో దర్శిలో మంత్రి స్వామి,సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేశ్వరరావు, కలెక్టర్ తమీమ్ అన్సారియా, నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి విలేకరులతో మాట్లాడుతూ బర్లీ పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేయడం దేశ చరిత్రలోనే మొదటిసారి అన్నారు. గోదావరి జిల్లాలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లోనే రైతులు ఖాతాల్లో నగదు జమ చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఆయిల్ ఫామ్ రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవడం జరిగిందని అన్నారు. జగన్కు పబ్లిసిటీ పిచ్చి తప్ప గత ఐదేళ్లలో రైతులకు చేసింది శూన్యమన్నారు. ప్రభుత్వ భవనాలపై రంగులు వేయించుకోవడం పొలాల హద్దురాళ్లపై ఫోటోలు వేయించుకోవడం వంటి పిచ్చిచేష్టలతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం తప్ప అభివృద్ధి లేదన్నారు. ఐదేళ్లలో హాస్టళ్ల

మిగతా 6లో

## సాంస్కృతిక స్మారక చిహ్నాలు, ప్రదేశాల పునరుద్ధరణకు చర్యలేవి: ఎంపి మాగుంట ప్రశ్న



ఒంగోలు, మేజర్‌న్యూస్: సాంస్కృతిక స్మారక చిహ్నాలు, ప్రదేశాలు పునరుద్ధరణకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. గత ఐదేళ్లలో దేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సాంస్కృతిక స్మారక చిహ్నాల, ప్రదేశాల స్థితిపై ప్రభుత్వ సర్వే, శిథిల చిహ్నాల పునరుద్ధరణ ప్రాజెక్టుల మంజూరు, నిధుల కేటాయింపు, ఖర్చు గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశంలో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖా మంత్రి గజేంద్రసింగ్ షెఖావత్ సమాధానం చెప్పారు. దేశంలో మొత్తంలో భారత పురావస్తు సర్వే సంస్థ పరిధిలో రక్షిత స్మారక చిహ్నాలు, ప్రదేశాలు 3,685 ఉన్నాయని, నిర్ణీత సమయాలలో ఈ సంస్థ తనిఖీలు నిర్వహించి, స్మారక చిహ్నాల, ప్రదేశాల ప్రస్తుత పరిస్థితులను తెలుసుకొని, అవసరాన్ని బట్టి వాటి పరిరక్షణకు నిర్వహణకు చర్యలు తీసుకుంటుందని, ప్రస్తుతానికి అన్ని స్మారక చిహ్నాలు ప్రదేశాల స్థితి బాగానే ఉందని తెలిపారు. స్మారక చిహ్నాలు, ప్రదేశాల పునరుద్ధరణ ప్రాజెక్టుల కింద దేశం మొత్తంలో 2020-21 నుంచి 2024-25 వరకు రూ. 1,416.61 కోట్లు కేటాయించగా, రూ. 1,294.32 కోట్లు ఖర్చు చేయబడిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2020-21లో రూ. 4.57 కోట్లు, 2021-22లో రూ. 5.75 కోట్లు, 2022-23లో రూ. 11.60 కోట్లు, 2023-24లో రూ. 14.70 కోట్లు, 2024-25లో రూ. 6.50 కోట్లు కేటాయించగా మొత్తం ఖర్చు చేయబడిందని కేంద్ర మంత్రి తెలియజేశారు.



## ప్రజల కష్టాలపై స్పందించే నాయకుడు సీఎం చంద్రబాబు

**గతంలో ఎప్పుడూ లేని విధంగా సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం**

**ఆపదలో ఉన్న కార్యకర్తకు అండగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**

దర్శి, మేజర్‌న్యూస్: ప్రజలు కష్టాల్లో ఉన్నారంటే ముందుగా స్పందించే నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి పట్టణం శివరాజ్‌నగర్ గ్రామానికి చెందిన పాపనపల్లి వెంకటేశ్వరరావు అనారోగ్య రీత్యా హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బందిపతున్నారని స్థానిక నాయకులు గొట్టిపాటి లక్ష్మి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 4 లక్షల చెక్కును నరసరావుపేటలోని డాక్టర్ లక్ష్మి నివాసంలో బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, నాయకులు సానే సుబ్బయ్య, కర్ణ శ్రీను, బత్తుల శ్రీనాధ్, పుప్పాల సురేష్‌లు ఉన్నారు.

# 2న దర్శిలో చంద్రబాబు పర్యటన

**తూర్పువీరాయపాలెంలో అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభానికి రాక**

**ఏర్పాట్లు పర్యవేక్షించిన మంత్రి స్వామి, కలెక్టర్ అన్సారీయా, నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి**

దర్శి, మేజర్‌న్యూస్: ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించేందుకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు దర్శి నియోజకవర్గంలోని వీరాయపాలానికి రానున్న నేపథ్యంలో బుధవారం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేశ్వరరావు, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అధికారులతో కలిసి పరిశీలించారు. దర్శి, వీరాయపాలెం ప్రాంతాల్లో పర్యటించి హెలిప్యాడ్, బహిరంగ సభాస్థలి పరిశీలన చేశారు. మంత్రి వెంట జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, పశు సంవర్ధక శాఖ జేడి రవికుమార్, విద్యుత్ శాఖ ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మీడియాతో మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ రాష్ట్ర కార్యక్రమాన్ని ఆగస్టు 2న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దర్శి నియోజకవర్గం, వీరాయపాలెంలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. రైతులకు అండగా ఉంటూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటీ నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి తెలియజేశారు.





సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# మానవ అక్రమ రవాణా అరికట్టాలి: డిఆర్వో గంగాధర్‌గౌడ్

**సూర్య ప్రతినిధి బాపట్ల**

మానవ అక్రమ రవాణా అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి. గంగాధర్ గౌడ్ అన్నారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మహిళ శిశు సంక్షేమ, సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ (సిఫార్డ్) సమన్వయంతో కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ నందు సమావేశం నిర్వహించడం జరిగింది.శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయటం అభినందనీయమని, నేటి సమాజంలో




అనేక రూపాలలో మానవ అక్రమ రవాణా జరుగుతుందని దీనిని అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని,బాల కార్మిక, బాల్యవివాహ మరియు అక్రమ రవాణా పై సిఫార్డ్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని తెలియజేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం మాట్లాడుతూ దేశంలో అనేక ప్రాంతాల్లో మానవ అక్రమ రవాణా జరుగుతుందని దీనిని రూపుమాపటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రతి పాఠశాలలో దీనిపై అవగాహన కార్యక్ర మాలు ఏర్పాటు చేయుటకు స్వచ్ఛంద సంస్థల సహకారం అవసరమని తెలియజేశారు. సిఫార్డ్ సంస్థ డైరెక్టర్ కె రవి ప్రదీప్ మాట్లాడుతూ బాపట్ల జిల్లాను బాల కార్మిక, బాల్యవివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దుటకు వ్యతిరేకంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరా మ్ పురుషోత్తం, డిసిపిఓ పి పురుషోత్తమరావు, బాలల సంరక్షణ అధి కారి జి కృష్ణ, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సాయి జ్యోతి, సిఫార్డ్ కోఆర్డినేటర్ బడుగు కిషోర్, నాగరాజు, సిడిపిఓలు, అంగన్వాడి సూపర్వైజర్లు, రామకృష్ణ, జ్యోతి, పోలీస్ సిబ్బంది, వివిధ పాఠశాలల ఉపాధ్యా యులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కొనసాగుతున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై యుద్ధం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక కమిషనర్ జి.రఘునాథ రెడ్డి ఆదేశాలను అనుసరించి పురపాలక సంఘ పరిధిలో బుదవారం ఉదయం నుండి సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై దాడులను పారిశుద్ధ్య విభాగ అధికారులు కొనసాగించారు. కమిషనర్ స్వయంగా దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఫాన్సీ దుకాణాలు, ఇతర వ్యాపార సముదాయాల పై దాడులను ముమ్మరం చేశారు. సుమారు 70 కిలోల ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకున్నారు. వారి వద్ద నుండి 7వేల రూపాయల అపరాధ రుసుమును వసూలు చేశారు. ప్రతిరోజు దాడులు చేస్తున్నప్పటికీ ప్రసార సాధనాల ద్వారా ప్లాస్టిక్ నిషేధం ఉందని అవగాహన కల్పిస్తున్నప్పటికీ విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తున్నారన్నారు. ఇకపై అమ్మకాలు చేస్తున్న దుకాణాలను గుర్తించి సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వ్యాపారస్తులను హెచ్చరించారు. ఈ తనిఖీల నందు శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్, సి.హెచ్ కరుణా, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ సి.నారాయణరెడ్డి 94వ జయంతి సభ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: విశ్వనాథ సత్యనారాయణ తరువాత తెలుగులో ద్వితీయ జ్ఞానపీఠ్ పురస్కారాన్ని పొంది తెలుగు భాష కీర్తిని దేశవ్యాప్తంగా ఇనుమడింప చేసిన కవి సి నారాయణ రెడ్డి అని ప్రజాకవి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ ప్రశంసించారు. మంగళవారం స్థానిక జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన నారాయణరెడ్డి 94వ జయంతి సభకు శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. నారాయణరెడ్డి దాదాపు 70 కావ్యాలు రచించారని తెలియజేశారు. సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ మాట్లాడుతూ నారాయణరెడ్డి నాలుగు వందల పైచిలుకు సినిమాలకు దాదాపు 3500 పాటలు రచించి తెలుగు సినిమా సాహిత్యాన్ని సుసంపన్నం చేశారని అన్నారు. ఈ సభలో ఎం జాకబ్ కస్తూరి శ్రీనివాసరావు బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి కె కాళిదాసు తదితరులు నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు.

## రేపు మార్కెట్ యార్డు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రేపు సాయంత్రం శుక్రవారం 4 గంటలకు రేపల్లె మార్కెట్ యార్డ్ ఆవరణలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో రేపు మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్, డైరెక్టర్ లతో ప్రమాణ స్వీకారం మహోత్సవం జరుగుతుంది అని చెరుకుపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు తెలిపారు. కావున మండలంలోని టిడిపి, జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## ప్రజా సమస్యలను పరిష్కరించటమే ప్రభుత్వ ధ్యేయం

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలను పరిష్కరించటమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు అన్నారు. మండలంలోని రాజోలు గ్రామంలో బుధవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్ ఆదేశాలతో ప్రజా సమస్యల ఫిర్యాదుల సేకరణ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండల ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని రైతులు పలు ఫిర్యాదులతో వారికి అర్జీలు అందించగా వాటికి సంబంధించిన అధికారులతో మాట్లాడి త్వరగా సమస్య పరిష్కరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా తాత ఏడుకొండలు మాట్లాడుతూ మండలంలోని రైతులు ప్రజలు ఎటువంటి సమస్య ఉండా అర్జీలు ద్వారా మా దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర స్వామి, జనాదులు వెంకటేశ్వరరావు, తాతా సీతయ్య, ఎండూరి రాఘవ, తాత రాంబాబు పాల్గొన్నారు.

## బ్లాక్‌బర్లీ పొగాకు కొనుగోలులో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి





**సూర్య ప్రతినిధి బాపట్ల**

బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలులో నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఏపీ ఎస్ డబ్ల్యూ సి వేర్ హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ సునీత స్పష్టం చేశారు. జిల్లాకు తొలిసారిగా వచ్చిన ఆమెకు బాపట్లలో ఘన స్వాగతం లభించింది. జిల్లా ఇంచార్జ్ సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్ ఎండిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చంతో అభినం దనలు తెలిపారు. బాపట్ల, చీరాల, పర్చూరు మండలాలలో బుధవారం ఆమె విస్తృతంగా పర్యటించారు. బాపట్ల పట్టణంలోని మార్కెట్ యార్డు లోని గోదామును ఆమె పరిశీలించారు. చీరాల మార్కెట్ యార్డు గోదాము, కొనుగోలు కేంద్రం, పర్చూరు మండలంలో కొనసాగుతున్న కొనుగోలు కేంద్రం, మార్కెట్ యార్డు గోదాము, ఎస్ డబ్ల్యూ సి గోదాములను ఆమె పరిశీలిం చారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలు, గోదాములలో నిల్వ చేసిన పొగాకును ఆమె పరిశీలించారు. ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న బ్లాక్ బర్లీ పొగాకును భద్రంగా నిల్వ చేయాలని ఎండి సునీత తెలిపారు. ముందస్తుగానే గోదా ములను ఎంపిక చేసుకుని వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ కరుణశ్రీ, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్ బాబు, తదితరులు ఉన్నారు.

## లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: కృష్ణా నది పరివాహక లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి తెలిపారు.బుధవారం కృష్ణా నది కరకట్టను ఆమె రెవెన్యూ సిబ్బందితో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజ్ నుండి 60,875 క్యూసెక్కుల నీరు క్యూసెక్కుల నీటిని బ్యారేజ్ అధికారులు దిగువ ప్రాంతానికి విడుదల చేశారని ఆమె తెలిపారు. రెండు అడుగుల మేర 15 గేట్లు,అడుగు మేర 55 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారని ఆమె తెలిపారు. దీని కారణంగా వరద పోటెత్తే ప్రమాదం ఉందని,తీర ప్రాంత ప్రజలు, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలను రెవెన్యూ అధికారులు అప్రమత్తం చేయాలని, గ్రామాల్లోకి నీరు చేరకుండా చర్యలు చేపట్టాలని, అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆమె తెలిపారు.కరకట్ట బలహీనంగా ఉన్న ప్రాంతంలో ఇసుక మూటలు వేసేందుకు అందుబాటులో ఉంచుకోవాలని కృష్ణానది అధికారులను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్ర ్మంలో తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎస్ వెంకటరమణ,ఆర్ ఐ తన్నీరు లీలా అరుణ ఫణి కుమార్,భట్టిప్రోలు పిఎసిఎస్ అధ్యక్షులు పరుచూరి రమేష్ బాబు,వీఆర్వోలు పి శివరామ కృష్ణ,చొప్పర రవికుమార్,మంద్రు జక్రయ్య, ఓలేరు సురేష్,పుల్లయ్య రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ జలదీక్షకు తరలిరండి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వేమూరు అసెంబ్లీ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు గురువారం నిర్వహించ తలపెట్టిన జల దీక్షకు నియోజకవర్గ పరిధిలోని రైతులందరూ పాల్గొనాలని వేమూరు నియోజకవర్గ వైయస్సార్సీపి రైతు విభాగం అధ్యక్షులు గోపాలం రాము కోరారు.బుధవారం ఆయన ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా అద్దేపల్లి నుంచి కనగాల మీదుగా గూడవల్లి గంగోలులో కలిసే కనగాల అప్ లాండ ్(మురుగు నీటి కాలువ) తూటికాడ,గుర్రపుడెక్క ఆకులతో పెనవేసుకు పోయి మురుగునీరు ప్రవాహం నిలిచిపోతుందన్నారు. మురుగు నీటి ప్రవాహము నిలిచి పోయి దాదాపు 2500 యకరాలకు పైగా ముంపు గు గురి అవుతూ రైతులకు ఎన్నో ఏళ్లుగా సమస్యగా మారి పంట నష్టం జరు గుతుందన్నారు. రైతుల పక్షాన అశోక్ బాబు నిలబడి మురుగు నీటి కాలువ శాశ్వత పరి ష్కారం కొరకు గురువారము ఉ.10.00గం టల కు మురుగు కాలువ వద్ద చేపట్టే జల దీక్షకు రైతులు, సానుభూతిపరులు, పార్టీ నాయ కులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని దీక్షను విజయవంతం చేయవలసిందిగా రాము కోరారు.



## కలెక్టర్ చొరవ అభినందనీయం: డాక్టర్ సిద్ధార్థ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: జిల్లాలో 10 56 షేక్ వ్యాధిగ్రస్తులకు రెండు నెలలకు సరిపడే 11 రకాల పౌష్టికాహార కిట్లను అందించుటకు జిల్లా కలెక్టర్ చూపిన చొరవ అభినందనీయమని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కొప్పుల సిద్ధార్థ అన్నారు. బాపట్ల ఏరియా వైద్యశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ భాగమైన జిల్లా శ్రేయ వ్యాధి నివారణ శాఖ యూనిట్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార పదార్థాలను ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధార్థ్ చేతుల మీదగా పంపిణీ చేశారు. జిల్లాలోని 1056 క్షయ వ్యాధిగ్రస్తులకు రెండు నెలలకు సరిపడే 11 రకాల పౌష్టికాహార కిట్లను ఏర్పాటు చేయడంలో చొరవ చూపిన జిల్లా కలెక్టర్ జె వెంకట మురళికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్టిఈపి ప్రోగ్రాం మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.



## పూరిల్లు దగ్ధం, పరిశీలించినఎస్సై వీఆర్వో

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలో ప్రమాద వశాత్తు రెండు పూరిల్లు అగ్నికి ఆహుతి అయిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్సై శివకుమార్ రెవెన్యూ సిబ్బంది పరిశీలించారు. మండల పరిధిలోని పిట్టువారిపాలెం గ్రామంలో బుధవారం మధ్యాహ్నం సమయంలో కోటిరెడ్డి, ఏంట్రా శివ నాగిరెడ్డి లకు చెందిన రెండు పూరి ఇల్లు షాక్ సర్క్యూట్ వల్ల పూర్తిగా తగలబడ్డాయి. కోటిరెడ్డి కి సుమారు రూ.1,50,000 ఆస్తి నష్టం జరిగినట్లు శివనాగిరెడ్డి కి సుమారు 25,000 ఆస్తి నష్టం జరిగినట్టు వీఆర్వో అంచనా వేశారు. ఘటన స్థలానికి చేరుకొని ఎస్ఐ శివకుమార్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, మహిళా పోలీస్ పర్యవేక్షించారు.




## 7న బిజెపి కార్యకర్తల సమావేశం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నూతన భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన పివిఎన్ మాధవ్ వచ్చే నెల ఆగస్టు 7వ తేదీన ప్రకాశం జిల్లాకు మొదటిసారిగా వస్తున్న సందర్భంగా బుధవారం వైష్ణవి గార్డెన్ నందు కార్యకర్తల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. నూతన జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్ రెడ్డికి ఘనంగా కార్యకర్తలు, నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# వృద్ధాప్యంలో తల్లిదండ్రుల బాధ్యత పిల్లలిదే

## పోషణ, సంరక్షణను విస్మరిస్తే శిక్షార్హులు – జిల్లా రెవెన్యూ అధికారి చినఓబులేసు



ఒంగోలు, మేజర్‌న్యూస్: వృద్ధులు మన సమాజానికి అనుభవ గనులు అని జిల్లా రెవిన్యూ అధికారి బి.చినఓబులేసు అన్నారు. దివ్యాంగులు, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అన్ని శాఖల జిల్లా అధికారులకు బుధవారం ప్రకాశం భవనంలో జరిగిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 'తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం– 2007, స్టేట్ రూల్స్ 2011' పై రీజనల్ రిసోర్స్ శిక్షణ కేంద్రంతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ బిడ్డలు తమ ఆస్తులను తీసుకున్నారు గానీ తమ పోషణ గురించి పట్టించుకోవటం లేదని గ్రీవెన్స్ కార్యక్రమంలో సైతం ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. సమాజంలో ఇలాంటి ధోరణ సరికాదన్నారు.వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను చూసుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వారి పోషణ, సంరక్షణను విస్మరించటం సరికాదన్నారు. చట్ట ప్రకారం కూడా ఇది శిక్షార్హమైన నేరమని చెప్పారు. ఆయా చట్టాలపై జిల్లా అధికారులు అందరూ అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. బాధితులుగా ఉన్న వృద్ధులు సహాయం కోసం ఎదురుచూస్తున్నట్లయితే న్యాయపరంగా వారికి ఉన్న అవకాశాలను తెలియజేయడంతో పాటు వయోవృద్ధుల సంక్షేమ శాఖ దృష్టికి కూడా తీసుకురావాలని డిఆర్ఓ చెప్పారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు సువార్త, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. నాగేశ్వరరావు, రీజినల్ రిసోర్స్ శిక్షణ కేంద్రం ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## టోల్ ప్లాజా వద్ద భారీ నగదు స్వాధీనం



టంగుటూరు, మేజర్‌న్యూస్: టంగుటూరు సమీపంలోని టోల్ ప్లాజా వద్ద బుధవారం ఉదయం ఎక్సైజ్ ఏ.ఈ.ఎస్ జనార్ధరావు ఆధ్వర్యంలోని బృందం గంజాయి అక్రమారవాణా చేసేవారి కోసం వెతుకు చుండగా నలభై తొమ్మిది లక్షల నగదు పట్టుబడింది. తాడేపల్లి గూడెంకు చెందిన మణికంఠ విజయవాడ నుండి నెల్లూరు వెళ్లే బస్సులో ఎలాంటి ఆధారాలు లేకుండా నలభై తొమ్మిది లక్షలు పట్టుబడడంతో మణికంఠ నుండి ఎక్సైజ్ ఏఈఎస్ జనార్ధన్ రావు నాగదును స్వాదీనం చేసుకొని టంగుటూరు పోలీస్ స్టేషన్‌లో స్వాధీనపరిచారు.

## కౌలు రైతులు తప్పనిసరిగా పంట సాగుపత్రం తీసుకోవాలి



పొదిలి, మేజర్‌న్యూస్: కౌలు రైతులు తప్పనిసరిగా పట్టా సాగు పత్రం తీసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి దేవిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కుంచేపల్లి,దాసర్లపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కడీఫ్ సీజన్లో వేసిన పంటలకు తప్పనిసరిగా రైతులు అందరూ పంట బీమా వాటా కట్టుకోవాలని కోరారు. అవును కార్డు పొందడం వల్ల ఈ పంట నమోదు, అతివృష్టి అనావృష్టి సమయంలో పంట నష్టపరిహార భీమా, అదేవిధంగా పండించిన పంటలకు మద్దతు ధర అమ్ముకోవడానికి సబ్సిడీ ద్వారా విత్తనాలు పొందడానికి ఉపయోగపడు తుందన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ నాయకులు శ్రీరామ్ ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్‌ను కలసిన బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని తాడేపల్లి లో కొనకనమిట్ల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు పాలూరు వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్ వెంకటేశ్వర్లు ను ఆప్యాయంగా పలకరించి, మండలంలో పార్టీ పరిస్థితులు గురించి అడిగి తెలుసుకున్నారు. పార్టీ అధికారంలో లేదని ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదని, భవిష్యత్తు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దేనిని, పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని సూచించారు.

# విద్యార్థులతో ఎరిక్షన్‌బాబు ముఖాముఖి

## ఉన్నత చదువులు చదివి ప్రయోజకులుగా మెలగాలి: ఎరిక్షన్‌బాబు





పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఓబులక్కపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులతో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నతస్థానానికి ఎదగాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలలో అవసర మైన తాగునీటి వసతి, లైబ్రరీ, పాఠశాలకు రోడ్డును మంజూరు చేయిస్తామని ఎరిక్షన్‌బాబు హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా నేరం: సిఐ




చీమకుర్తి, మేజర్‌న్యూస్: అన్ని ప్రభుత్వ శాఖల సమిష్టి కృషితోనే మానవ అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించ వచ్చునని చీమకుర్తి సీ.ఐ ఎం.సుబ్బారావు పేర్కొన్నారు. బుధవారం చీమకుర్తి పట్టణంలోనే సాంఘిక గురుకుల సంక్షేమ పాఠశాల నందు ప్రపంచ మానవ అక్రమరవాణా వ్యతిరేక దినోత్స వాన్ని పురస్కరించుకొని కౌమార దశలో ఉన్న బాలికలకు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు జిల్లా స్త్రీ ,శిశు సంక్షేమ, సాధికారత అధికారిని సువర్ణ వారి ఆధ్వర్యంలో సిడిపిఓ శ ఇవాంజిలిన్ అధ్యక్షతన జిల్లా బాలల సంరక్షణ విభాగం ద్వారా అవగాహనకార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చీమకుర్తి సీఎం సుబ్బారావు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా చట్టరీత్యా నేరమని, పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. పిల్లలకి ఏమైనా సమస్యలు ఎదురైనప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 1098కి కాల్ చేసి పిల్లలు అపాయం నుంచి రక్షణ పొందవలసిందిగా తెలియచేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సి.హెచ్.శైలజ, ఎంఎస్ కె.ఎం కోటేశ్వరమ్మ, ఎస్.శోభారాణి, స్కూల్ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రైవ్‌లో తహసీల్దార్ బ్రహ్మయ్య

చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా బుధవారం చీమకుర్తిలోని జియో పెట్రోల్ బంక్ మరియు కనకదుర్గ ఏజెన్సీస్ పెట్రోల్ బంకును చీమకుర్తి మండల తహసీల్దార్ బ్రహ్మయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంక్ నందు గల మౌలిక సదుపాయాలు డ్రింకింగ్ వాటర్, టాయిలెట్స్, ఎయిర్ కంప్రెసర్ మిషన్, పలు రికార్డులను తనిఖీ చేశారు. రచమిట్ల నందు ఆర్వో వాటర్ ప్లాంట్ మరియు విద్యా నగర్ లోని గణేష్ గంగా వాటర్ ప్లాంట్ నందు మినరల్ వాటర్ ను పిహెచ్, టిడిఎస్ టెస్ట్ లు నిర్వహించి వాటర్ ప్లాంట్ నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. చీమకుర్తి పట్టణంలో గల ఎఫ్‌పి వడ్డెరపాలెం, రాం నగర్, విద్యా నగర్ మరియు గాంధీ నగర్ ఏరియాలో గల రేషన్ షాపులను తనిఖీ చేసి స్టాక్ వివరాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోతుల చెంచయ్యకాలనీలో పోలీసుల కార్డన్ సెర్చ్



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన టంగుటూరులోని పోతల చెంచయ్య వెస్ట్ కాలనీలో బుధవారం ఉదయం ఒంగోలు డీ.ఎస్.పీ రాయపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఉదయం నాలుగున్నార నిమిషాల నుండి ఆరున్నార గంటల వరకు కాలనీలోని గృహాలన్నిటిలో కార్డన్ సెర్చ్ నిర్వహించి సరైన పాత్రలులేని, ఆధారాలులేని 26 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వి.నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇద్దరు సీఐలు, ఆరుగురు ఎస్ఐలు, 600మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నట్లు ఎస్ఐ వి.నాగమల్లేశ్వరరావు తెలిపారు.

## జనసేవాదల్‌లో యువత పాత్రే కీలకం: కెవివి ప్రసాద్



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: 28వ రాష్ట్ర మహా సభలో జరుగు జనసేవాదల్‌లో యువత పాత్ర కీలకమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో బుధవారం విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1 నుండి 3 తేదీ వరకు ఒంగోలు కేంద్రంలో జనసేవాదల్ శిక్షణ తరగతులలో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలన్నారు. అక్కడ ఇచ్చే శిక్షణలో శ్రద్ధగా నేర్చుకొని మహాసభలో ప్రదర్శన చేయాలన్నారు. దేశం భవిత మొత్తం విద్యార్థులపై ఆధారపడి ఉందన్నారు. ఒంగోలులో జరుగు సీపీఐ శతజయంతి ఉత్సవాలలో 100 గొంతులు, 100కళలు భారీ ప్రదర్శన జరుగుతుంది అన్నారు. ఈభారీ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.శ్రీనివాస్, నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, పుల్లల చెరువు కార్యదర్శి గురునాదం,శాఖ కార్యదర్శి ముసలయ్య, కొండలు, మరికొందరు యువకులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే అన్నాకు కృతజ్ఞతలు తెలిపిన నిహాంత్



పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ వైయస్సార్ సి పి స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడుగా అనుకు నిహాంత్ యాదవ్ నియమించినందుకు బుధవారం గిద్దలూరు మాజీ శాసన సభ్యులు,మార్కాపురం వైయస్సార్ పార్టీ ఇన్చార్జ్ అన్నా రాంబాబును మార్కాపురంలోని గృహములో అనుకు నిహాంత్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు దాసు కృష్ణ, నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు కోవెలకుంట్ల బాలవర్ధన్, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానిలు మర్యాదపూర్వకముగా కలిశారు. ఈ సందర్భంగా వారు శాలువాలు కప్పి జ్ఞాపకాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబుకు ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**ONGOLE MUNICIPAL CORPORATION**

E-Procurement Tender Notice No. 620 to 647 / 2025-26, Dt. 30-07-2025

| | | | 620 to 647 / 2025-26 |
|---|---|---|---|
| 1. | Number of Works | : | 28 |
| 2. | Total value of works | : | Rs. 712.74 Lakhs |
| 3. | Download Start Time | : | 01.08.2025 @ 4.00 PM |
| 4. | Download End Time | : | 11.08.2025 @ 4.00 PM |

For Details "www.apeprocurement.gov.in, Ph : 98499 06599

Executive Engineer,
Ongole Municipal Corporation.

సూర్య www.suryaa.com

PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన కలెక్టర్ మురళి




కొల్లూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం బ్యారేజీకి గురువారానికి మూడు లక్షల క్యూసిక్కులు నీరు రానున్న నేపథ్యంలో బుధవారం కొల్లూరు మండల ఎంపీడీవో కార్యాలయంలో అన్ని శాఖల అధికారుల తో మరియు లంక గ్రాముల సర్పంచులతో రివ్యూ నిర్వహించిన బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఈ సందర్భంగా లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో కలెక్టర్ జి వెంకట మురళి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని గత ఏడాది వరద అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు జాగ్రత్తల పై ఆరా అవసరమని అవసరమైన చోట సిబ్బంది ముందుగా మోహరించాలని లంక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రిలీఫ్ సెంటర్లను ముందే గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు ఈ సమీక్షలో లంక గ్రామాల సర్పంచులు రేషన్ డీలర్లు బియ్యం నిత్యవసరాల సరుకులు బోట్లు ట్రాక్టర్లు సిద్ధంగా ఉంచాలని కరకట్ట మరమ్మతులు మైనర్ రిపేర్లు చేయాలని ఆదేశించారు గ్రామాల వారీగా వృద్ధులు చిన్నపిల్లలు బాలింతలు రోగులు సమాచారాన్ని అధికారులు ముందే తీసుకోవాలని ఆయన కోరారు ప్రతి రిలీఫ్ సెంటర్ వద్ద మండల స్థాయి అధికారి ఉండాలని ఆయన అన్నారు వరద,వస్తున్న సందర్భంలో లంక గ్రామాల ప్రజలు అధికారులకు సహకరించాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో రేపల్లె డివిజన్ ఆర్డిఓ రామలక్ష్మి కొల్లూరు మండల తహసిల్దార్ బి వెంకటేశ్వర్లు ఎంపీడీవో కే నరసింహారావు రేపల్లె కొల్లూరు బట్టిప్రోలు సంబంధించిన అన్ని శాఖల అధికారులు పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## నదీ తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: కృష్ణా నది వరద ప్రభావం కారణంగా పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సూచించారు. వరద తీవ్రత పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నదీ పరివాహక ప్రాంతాలలోని ప్రజలను రెవెన్యూ అధికారులు అప్రమత్తం చేయాలన్నారు. వరద ముంపుకు గురి అయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూ అవసరమైతే ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపట్టాల న్నారు. వరద నీరు గ్రామాల్లోకి చేరకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వరద ఉధృతిపై ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం చేరవే యాలని తెలిపారు. ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా, పటిష్టమైన రక్షణా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వరద ప్రవాహం పెరుగుతుండ డంతో కృష్ణ తీర ప్రాంత ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. లోతట్టు ప్రాంతాలలో నీటి మట్టం పెరుగుతున్నట్టు గుర్తించిన వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని ప్రజలను కోరారు. గ్రామాలలో పాతబడిన ఇళ్లు మట్టి గోడలతో నిర్మించిన ఇళ్లల్లో నివసించే ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రజలు తాగేందుకు మంచినీరు ఆహార పదార్థాలను మందులను నిలువ చేసుకొని అధికారుల సూచనల మేరకు సురక్షిత ప్రాంతాలకు వెళ్లేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. తీర ప్రాంత ప్రజలంతా అధికారులకు సహకరిస్తూ తమ గ్రామాలకు రక్షణ కవచంగా నిలవాలని పిలుపునిచ్చారు.



## నిశ్చితార్థ వేడుకల్లో ఎమ్మెల్యే కొండయ్య

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: భీమవరంలో జరిగిన బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కుమారుడి నిశ్చితార్థ వేడుకల్లో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పెళ్ళి కొడుకు తండ్రి బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మతో కొద్దిసేపు చర్చించారు.





## 6వ రోజుకు చేరిన శ్రీ కంచి కామాక్షమ్మకు పూజలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో శ్రావణమాసం ఆరవ రోజైన బుధవారం శనగపల్లి త్రిపుర సుందరావు-కుసుమ దంపతుల గృహంలో శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణ కుమారి ఆధ్వర్యంలో కంచి కామాక్షమ్మ అర్చన మరియు పాదారవింద శతకము పారాయణ ఈ సందర్భంగా అరుణ కుమారి మాట్లాడుతూ దేశ పటం అమ్మవారిగా చూస్తే నాభి స్థానం కంచి అని తెలిపారు. ఉత్తర భారత దేశంలో హిమాలయంలో కాత్యాయన మహర్షి, పరమేశ్వరుని గూర్చి తపస్సు చేశాడు. ఈశ్వరుడు ప్రత్యక్ష మైఏ వరం కావాలో కోరుకోమన్నాడు. ఆ మహర్షి జగన్మాత నాకు కూతురుగా కావాలని కోరాడని తెలిపారు. పసి పాపలాగా,అమ్మ కాత్యాయనుడు మహర్షి ఒడిలోకి చేరిందన్నారు. కాత్యానుడిచే పెంచబడినది కనుక అమ్మను కాత్యాయని అని పిలుస్తారని అరుణ కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాటూరు స్వరూప, మాటూరు గృహలక్ష్మి,మద్దుల నలిని, బూర్లె ధనలక్ష్మి,ఎండూరి సూర్యప్రభ, బూర్లె హేమ పద్మ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## కదిరి బాబురావు కళాశాల పూర్వవిద్యార్థి ఆశకు గోల్డ్ మెడల్




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలకు చెందిన పూర్వ విద్యార్థి టి.ఆశ బియస్సీ డిగ్రీ పూర్తిచేసి తిరుపతి శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో యంయస్సీ ఎక్స్ టెన్షన్ విభాగంలో అడ్మిషన్ పొంది విశ్వవిద్యాలయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి బంగారు పతకం సాధించి ంది. ఇటీవల జరిగిన విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ వేడుకల్లో విద్యార్థి టి.ఆశ విశ్వవిద్యాలయం కులపతి, రాష్ట్రగవర్నర్ డాక్టర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్, ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సంద ర్భంగా కళాశాల పూర్వవిద్యార్థి టి.ఆశ గోల్డ్ మెడల్ సాధి ంచడం పట్ల కళాశాల వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే కదిరిబాబురావు, చైర్మన్ కె.వి.ప్రకాశరావు, సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్ధసారధి, కోశా ధికారి కదిరి బాలకృష్ణ, కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్న గౌడ్, అధ్యా పక సిబ్బంది విద్యార్థి ఆశకు అభినందన తెలిపారు.



## టిడిపి నేత సురేష్ తల్లి శాంతమ్మకు ఎమ్మెల్యే బిఎన్ నివాళి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్ణమిట్ట లో బుధవారం జరిగిన సంస్కరణ సభలో టిడిపి నాయకులు కొండ్రగుంట సురేష్ తల్లి శాంతమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డిఎస్పి అన్ను వేణుగోపాల్, మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, ఎన్ఎస్‌పిడిసి సంఘం అధ్యక్షులు నల్లూరి కృష్ణారావు, టిడిపి నాయకులు కొండగుంట సురేష్, బొడ్డపాటి చంద్రశేఖర్, శీలం రామారావు, కే.మహేష్, ప్రత్తిపాటి శ్రీనివాసరావు, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొని శాంతమ్మకు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.




## ప్రభుత్వ హాస్పిటల్‌ను సందర్శించిన టెక్నికల్ ఎక్స్‌పర్ట్ శశిధర్

మార్టూరు, మేజర్‌న్యూస్: డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ఐవి ఎయిడ్స్ బాపట్ల ప్రోగ్రామ్ మేనేజర్ సయ్యద్ జానీ బాషా, ,టెక్నికల్ ఎక్స్పర్ట్ శశిధర్ రెడ్డి మార్టూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఐసిటిసి సెంటర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఐసిటిసి సెంటర్ సందర్శించి రికార్డ్స్ వెరిఫై చేసి సిబ్బందికి తగు సూచనలు చేశారు. అంతేకాకుండా ప్రతినెలా ఐసి టిసి సెంటర్‌కి నిర్దేశించిన టెస్టింగ్స్ టార్గెట్ పూర్తి చేసుకోవాలని దానిలో జనరల్, గర్భిణీలు ప్రతినెల ఇచ్చిన టార్గెట్స్ పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే ఎల్ఎఫ్‌యుమిస్‌లు సెంటర్ నందు తగ్గించుకోవాలని ఆసుపత్రి సిబ్బందితో సమన్వయం చేసుకొని హెచ్ఐవి పరీక్షలు పెంచుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జానీ బాషా, టెక్నికల్ ఎక్స్పర్ట్ శశిధర్ రెడ్డి, మార్టూరు సిహెచ్సి మెడికల్ ఆఫీసర్ అశోక్ రెడ్డి, ఐసిటిసి కౌన్సిలర్ శ్రీనివాసరావు, ల్యాబ్ టెక్నీషియన్ వసంత, హెల్ప్ టిఐ ప్రాజెక్టు మేనేజర్ డీ.కోటేశ్వరరావు, దుర్గ, సామ్రాజ్యం పాల్గొన్నారు.

# కృష్ణానదికి పెరుగుతున్న వరద

▢ రెవిన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండండి: తహసీల్దార్



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వర్ష రుతువు ప్రారంభమై 40 రోజులు గడవకముందే కృష్ణా నది పరివాహక ప్రాంతమైన భట్టిప్రోలు మండల పరిధిలో గల లంక గ్రామాల్లో వరద నీటిమట్టం రోజురోజుకు పెరుగుతున్నదని మండల తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం సాయంత్రం రెవెన్యూ కార్యాల యంలో పలువురు అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 87 వేల క్యూసెక్కుల నీటిని ప్రకాశం బ్యారేజీ నుండి కృష్ణానది దిగువకు వరద నీటిని అధికారులు విడుదల చేశారన్నారు.రానున్న రెండు,మూడు రోజులలో వరద నీటిమట్టం 3 లక్షల క్యూసెక్కులకు పెరుగుతుందని తెలియవచ్చిందన్నారు. వర్షాకాలంలో మునుముందు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రామాలలో ప్రజలకు గ్రామ సభల ద్వారా వరదల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియపరచవలసిందిగా ఆయన అధికారులకు తెలిపారు. ఇప్పటినుండి ఏ రెవిన్యూ అధికారి సాధారణ సెలవులు తీసుకోరాదని,ఉద్యోగ విధివిధానాలపై అలసత్వం వహించరాదని తహసిల్దార్ అన్నారు. గత సంవత్సరం 11 లక్షల క్యూసెక్కుల వరద ఉధృతిని చూశమని,బలహీనంగా ఉన్న కరకట్ట వద్ద అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆయన తెలిపారు. తక్షణ సహాయక చర్యల్లో భాగంగా లైటింగ్ స్టిక్స్, పునరావాస కేంద్రాలను గుర్తించి తగు జాగ్రత్తగా ఉండా లని చెప్పారు.సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్,ఆర్ ఐ మరియు విఆర్వోలు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులందరూ ఐక్యమత్యంతో ఉండాలి: మిరియం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామంలో రైతు ఉద్యమ నాయకుడు, 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు రైతులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులను విభజించే విధంగా లేని పోని ఆశలు చూపిస్తూ మైండ్ గేమ్ ఆడుతుందని ఈ విషయంపై రైతులు ఐక్యమత్యంతో ఉండి ప్రభుత్వంపై ఉద్యమం చేయవలసిన ఆవశ్యకత ఏర్పడిందని, అన్ని రాజకీయ పార్టీలు రైతులకు సంపూర్ణ మద్దతు ప్రకటిం చటం సంతోషకరమని తెలిపారు. నెల్లూరు జిల్లా కలెక్టర్ 100 ఎకరాలు భూమిని ఇవ్వటానికి రైతులు ముందుకు వచ్చారని మీడియాతో చెప్పటం ఆశ్చర్యంగా ఉందని, కోర్టులో పెండింగ్లో ఉన్న భూములు ఇస్తామని ఒకరిద్దరు చదవడంతో అంతా అయిపోయినట్టుగా 20 లక్షలకు రై తులందరూ ఆమోదం తెలిపినట్లుగా మీడియాకు కలెక్టర్ చెప్పటం దారుణమని రానున్న రోజుల్లో విజయవాడ నగరం నందు అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి యువజన సంఘాలు, అభ్యుదయ వాదులతో భారీ సమావేశం ఏర్పాటు చేసుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధం కావలసిన అవసరం ఏర్పడినదని,స్థానిక శాసన సభ్యు లు అభిప్రాయాన్ని తెలుసుకొని ప్రభుత్వ పెద్దలతో మా ట్లాడి గ్రామ రైతులకు అన్యాయం జరగకుండా చూడవ లసింది పోయి రైతుల మధ్య చిచ్చుపెట్టి రైతులకు అ న్యాయం చేయడం తగదని ఆయన తెలిపారు.శాసన సభ్యులుగా ప్రజల పక్షాన నిలబడాల్సింది పోయి పరిశ్రమల వారి ప్రయోజనాల కోసం ప్రయత్నం చేయడం దారుణమని, ఒక పక్క ఉద్యమాలు చేస్తూనే మరోపక్క న్యాయపోరాటం చేయటం జరుగుతుందని అంతిమంగా భూములను గ్రామాన్ని కాపాడుకోవటమే రైతుల ఏకైక లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్చూరి కృష్ణారెడ్డి, వాక రాజశేఖర్ రెడ్డి, సవరం వెంకటేశ్వర్లు, నాలం సుబ్బారావు, సవరం చిన్న వెంకట్రావు, పోటు రమణయ్య, దాసురి శంకరా రెడ్డి, మంగమూరి శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్సినేషన్‌లపై ఏఎన్ఎంలకు అవగాహన



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా డిస్టిక్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డా.కమలశ్రీ నాగులుప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు పాల్గొన్నారు. డా.కమలశ్రీ మాట్లాడుతూ ఎఎన్‌యంలు వ్యాక్సినేషన్‌లు జాగ్రత్తలు తీసుకోవాలని, గర్భిణి స్త్రీలను, చైల్డ్ రిజిస్ట్రేషన్, ఆర్‌సిహెచ్ పోర్టల్ రిజిస్ట్రేషన్, యు విఎన్ పోర్టల్ రిజిస్ట్రేషన్ అన్ని రికార్డ్స్ పరిశీలించి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగులుప్పలపాడు సీనియర్ వైద్యాధికారి డా.ఓనరియల్, అమ్మనబ్రోలు వైద్యాధికారి డా.ప్రసాద్, తిమ్మసముద్రం వైద్యాధికారి డా.ప్రసన్న, పోతవరం వైద్యాధికారి డా.కుమార స్వామి, నాగులుప్పలపాడు హెల్త్ సూపర్వైజర్ శౌరయ్య, నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పబ్లిక్ హెల్త్ నర్సెస్, మల్టీ పర్పస్ హెల్త్ ఆఫీసర్స్, సూపర్వైజర్ సిబ్బంది, ఎఎన్‌యంలు పాల్గొన్నారు.

## విద్యా, వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయండి




ఒంగోలు, మేజర్‌న్యూస్: మూఢనమ్మకాలు, అశాస్త్రీయ భావజాలానికి వ్యతిరేకంగా పిడిఎస్‌యు ఆధ్వర్యంలో విద్యార్థులను చైతన్య పరిచేందుకు ఆగస్టు 4, 5, 6 తేదీలలో నంద్యాల పట్టణంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి విజ్ఞా, వైజ్ఞానిక శిక్షణా తరగతులు జయప్రదం చేయాలని పిడిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్. రాజశేఖర్ పిలుపునిచ్చారు. కార్యక్రమాలకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ ఒంగోలు నగరంలోని ఆంధ్రకేసరి యూనివర్సిటీలో జరిగింది. రాజశేఖర్ మాట్లాడుతూ నూతన ఆర్థిక విధానాలు, ప్రపంచీకరణ, సామ్రాజ్యవాద సంస్కృతి వలన విద్యార్థులలో శాస్త్రీయ భావజాలం తగ్గిపోతుందని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా విధానంలో ప్రవేశపెడుతున్న కాషాయీకరణ పాఠ్యాంశాల వలన విద్యార్థుల మెదళ్ళు చిన్నాభిన్నమైపోతున్నాయని, అటువంటి వారిలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలని జరుగుతున్న ఈ విజ్ఞా, వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ రాష్ట్ర నాయకులు సిసింద్రీ బాబు, జిల్లా అధ్యక్షుడు శ్యామ్, ఒంగోలు నగర నాయకుడు సచిన్, యూనివర్సిటీ నాయకుడు హరి శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రతి రైతు ఈపంట నమోదు చేసుకోవాలి

చీమకుర్తి, మేజర్‌న్యూస్:మండలంలోని చంద్రపాడు, పల్లమల్లి గ్రామాలలో “పొలం పిలుస్తోంది” కార్యక్రమంలో ఒంగోలు, వ్యవసాయ శాఖ, సహాయ సంచాలకులు బి.రమేష్, చీమకుర్తి మండలం వ్యవసాయ అధికారి డివి భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ పంట వేసిన ప్రతి రైతు ఈ-పంట నమోదు చేసుకొంటే కలిగే ప్రయోజనాలు, కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు కార్డ్ తీసుకోవాలని సూచించారు. రైతులకు పంటల భీమా గురించి వివరించి ఖరీఫ్ లో సాగు చేసిన రైతులు వరి :860 రూపాయలు 15 ఆగస్టు లోపల ,కంది 430 రూపాయలు ,సజ్జ 150, మినుము 205 రూపాయలు ,ఎండుమిరప 4500 ,నువ్వులు 180 రూపాయలు 31 జులై లోపల ఎకరానికి ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవాలని సూచించారు. అన్నదాత సుఖీభవ పథకం గురించి వివరించి,ఆధార్‌కు పొలం లింకు, బ్యాంకు ఖాతాకు లింకు లేని చేసుకోవాలని సూచించారు.అలాగే గ్రామంలో రైతులు నల్ల బర్లీ పొగాకును సాగు చేయవద్దని సూచించి, దానికి ప్రత్యాయంగా మినుము మరియు శనగ పంటలు సాగు సేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ యాంత్రికరణ పథకంలో సబ్సిడీ పై పనిముట్లు, పైపులు రైతులు కోరారు. రైతులుకు కంది విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి డి.వి.భాస్కర్, వ్యయసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా అరికట్టాలి

పామూరు, మేజర్‌న్యూస్: మానవ అక్రమ రవాణాను సమాజం మొత్తం ఎదుర్కోవాల్సిన బాధ్యతగా చూడాలని ఎంఈఓ జి.కరుణ కుమారి అన్నారు. బుధవారం పామూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఆర్థిక ప్రయోజనాల కోసం మనుషులను విక్రయించడం లైంగిక దోపిడీ బానిసత్వం వంటి చట్టవిరుద్ధ చర్యలు మానవ అక్రమ రవాణాలో భాగం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నవోదయం'తో నాటు సారా నిర్మూలన





పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: నాటు సారాను నిర్మూలించి భవిష్యత్తు తరాలకు బాట వేద్దామని నాటు సారా తయారు చేసేవారు, తయారీకి సహకరించిన వారిపై పీడీ చట్టాన్ని అమలు చేసి చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నరజాముల గిరిజన తండాలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నాటు సారా నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన నవోదయం 2.0 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటు సారాపై ప్రజల్లో అవగాహన కల్పించి నాటు సారా నిర్మూలన కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించి నాటు సారా వల్ల ప్రజలకు కలిగే ఆర్థిక సామాజిక ఇబ్బందులపై ప్రజల్లో అవగాహన పెంచడం జరుగు తుందన్నారు. నాటు సారా తయారు చేయడం ఆపేసిన వారికి ప్రభుత్వం ఆర్థికంగా రుణాలు అందించడం వ్యాపారాలను ప్రారంభించేందుకు సహాయాన్ని అందించడం వంటి చర్యలు తీసుకుంటుందన్నారు. నాటు సారా తయారీ, రవాణా, అమ్మకాలపై ఫిర్యాదులను, రాష్ట్ర స్థాయి కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్-14405కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో చివరిగా నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ప్రతి పౌరుడు నాటుసారా నిర్మూలనకు కట్టుబడి ఉంటానని తన వంతు బాధ్యతగా నాటు సారా నిర్మూలించేందుకు కృషి చేస్తానని తెలిపే ప్రతిజ్ఞతో కార్యక్రమాన్ని ముగించారు. అనంతరం గ్రామంలో ఉన్న వివిధ సమస్యలపై ప్రజల నుండి అర్జీలను స్వీకరించి వాటిని త్వరగా పరిష్కరిస్తామని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

## భర్త బంధువుల నుంచి నాకు రక్షణ కల్పించండి



ఒంగోలు, మేజర్‌న్యూస్: భర్త బంధువుల నుండి నాకు ప్రాణ హాని ఉందని, నాకు రక్షణ కల్పించాలని భార్య వినుత వేడుకున్నారు. నగరంలోని ఎంసిఐ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పూర్తి వివరాలను తెలియజేశారు. నగరంలోని మామిడిపాలెంలో నివాసం ఉండే కృపాదానం మొదటి భార్య చనిపోవడంతో వినుతను 2021లో రెండో వివాహం చేసుకున్నారు.ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. భర్త తాలూకా బంధువులు వచ్చి వినుతను చివరి చూపులు చూడకుండానే అంత్యక్రియలు నిర్వహించారు. బయటకు గెంటేశారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లితో నిలవని నీడలేకపోవడంతో చర్చిలో పడుకుంటున్నారు. భర్త చికిత్స కోసం తాకట్టు పెట్టిన బంగారు నగలను విడిపించి స్వాధీనం చేసుకున్నారు. పోలీసులను ఆశ్రయిస్తే కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా ఎస్ఐ సువర్ణ వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్పీని కలిసి విన్నమించుకోవడంతో అప్పుడు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వారి వలన నాకు ప్రాణ హాని ఉందని, నాకు రక్షణ కల్పించాలని కోరు. ఈ సమావేశంలో బాధితురాలి తల్లి జగదాంబ ఉన్నారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్‌ను కలసిన చింతలచెరువు



కనిగిరి, మేజర్‌న్యూస్: తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర రెడ్డి కార్పోరేషన్ మాజీ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గం రాజకీయ పరిస్థితులపై వారు చర్చించుకున్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## ఇనిమెర్లలో 'సుపరిపాలనలో తొలి అడుగు' ప్రచారం

**- గ్రామ టిడిపి అధ్యక్షుడు నల్లబోతుల వెంకటేశ్వర్లు నేతృత్వంలో విస్తృతంగా ప్రచారం -**

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఇనిమెర్ల గ్రామంలో 253వ బూత్ పరిధిలో బుధవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ టిడిపి అధ్యక్షుడు నల్లబోతుల వెంకటేశ్వర్లు నాయకత్వం వహించారు. పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించారు. ప్రచారంలో సిద్దమూర్తి మల్లిఖార్జున రెడ్డి, బూత్ ఇంచార్జ్ అమూలూరి రవి, గాజులపల్లి శ్రీనివాసులు రెడ్డి, మునగాల లక్ష్మీనరసరెడ్డి, ఓబుళాపురం వినోద్, కోనేటి గురు, నాగరేవళి, పల్లరపు మాలకొండయ్య, వేటూరి మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.



## పెట్రోలు బంకు, రేషన్ దుకాణాలు పరిశీలన

### మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన తహసీల్దార్ హుస్సేన్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పెట్రోల్ బంకుల నిర్వాహకులు రేషన్ డీలర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించి వినియోగదారులకు ప్రజలకు మంచిసేవలు అందించాలని మండల తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ సూచించారు. జిల్లా కలెక్టర్ అదేశాలమేరకు బుధవారం మండలకేంద్రమైన సిఎస్ పురంలోని భారత్ పెట్రోల్ బంకు, ఆనికాళ్ళపల్లె రేషన్ దుకాణం అదేవిధంగా ఆనికాళ్ళపల్లె ప్రాధమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంకు నందు నాణ్యతను కొలమానం మిషన్లరీడింగ్ పరిశీలించి అక్రమాలకు పాల్పడకుండా వినియోగదారులకు మంచి సేవలు అందించాలని పెట్రోల్ బంక్ నిర్వాహకులకు సూచించారు. అదేవిధంగా ఆనికాళ్ళపల్లె రేషన్ దుకాణాన్ని పరిశీలించి లబ్ధిదారులకు సకాలంలో రేషన్ పంపిణీ చేయాలని అదేవిధంగా భాద్యతగా అవినీతి అక్రమాలకు పాల్పడ కుండా ప్రజలకు రేషన్ పంపిణీ చేయాలని డీలరుకు సూచించారు. అనంతరం ఆనికాళ్ళపల్లె ప్రాధమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను రుచిని పరిశీలించి ప్రభుత్వం సూచించిన విధంగా మధ్యాహ్నభోజనం నాణ్యతగా రుచికరంగా విద్యార్థులకు అందించాలని అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలని ఉపాధ్యాయు రాలుకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ముహమ్మద్ హుస్సేన్, ఆర్.ఐ, రెవెన్యూ సిబ్బంది సంభందిత నిర్వాహకులు ఉన్నారు.

## ఉరి వేసుకుని యువకుడి మృతి

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: ఉరి వేసుకునే యువకులు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఊళ్ళపాలెం గ్రామంలో బుధవారం ఉదయం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కందుకూరు మండలం ఓగురు గ్రామానికి చెందిన ఏపూరి నాగరాజు (28) తన చిన్నతనం నుండి మండల పరిధిలోని ఉల్లపాలెం గ్రామంలో తన తల్లితో కలిసి నివసిస్తున్నాడు. నాగరాజు ఏడవ తరగతి వరకు చదువుకొని ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గత రెండు సంవత్సరాలుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, నాగరాజు మానసిక స్థితి సరిగా లేనందున బుధవారం తెల్లవారుజామున గ్రామంలోని కాపు దిబ్బ వేప చెట్టుకు ఉరివేసుకుని మరణించాడు. సమాచారం అందుకున్న సింగరాయకొండ ఎస్సై బి.మహేంద్ర సంఘటనా స్థలానికి చేరుకుని మృత్యాహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సంతమాగులూరు జంట హత్యల కేసులో అయిదుగురు అరెస్ట్

సంతమాగులూరు మేజర్‌న్యూస్: బాపట్ల సరిహద్దు పల్నాడు జిల్లాలలో కలకలం సృష్టించిన సంతమాగులూరు జంట హత్యల కేసును పల్నాడు జిల్లా పోలీసులు నాలుగు రోజులలో ఛేదించి నిందితులను బుధవారం నరసరావుపేట మొదటి అదనపు మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు ఈనెల 23వ తేదీన మండల పరిధిలోని పాతమాగులూరు గ్రామ శివారులోని ఓ ప్రైవేట్ వెంచర్లో బెంగుళూరుకు చెందిన తండ్రి కొడుకులు కె.వి వీరస్వామి రెడ్డి ప్రశాంత్ రెడ్డిలను నిందితులు వేటకోడవులతో దారుణంగా హత్య చేశారు అంతకుముందు మృతులను పల్నాడు జిల్లా నరసరావుపేట లోని శ్రీనిధి హోటల్ వద్ద అల్పాహారం తిని వస్తుండగా సంతమాగులూరు కు చెందిన బాదం మాధవరెడ్డి మరో ఐదుగురు నిందితులు కిడ్నాప్ చేసినట్లు నరసరావుపేట మొదటి పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది నిందితులకు మృతులకు బెంగళూరులో జరిగిన ఆర్థిక లావాదేవీల కారణంగా పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు హతులను నరసరావుపేటలో కిడ్నాప్ చేసి బాపట్ల జిల్లా పాతమాగులూరు లో హత్య గావించడంతో మొదట రెండు కేసులుగా నమోదు చేశారు పోలీసులు తదుపరి నరసరావుపేట మొదటి పోలీస్ స్టేషన్ లో ఒకే కేసుగా నమోదు చేసి పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితులను ముంబైలో ఈనెల 27వ తేదీన అరెస్టు చేసి 30వ తేదీ బుధవారం నిందితులను నరసరావుపేట మొదటి అదనపు మెజిస్ట్రేట్ ఆవుల సలోమి ఎదుట హాజరు పరచగా నిందితులకు రిమాండ్ విధించారు మొత్తం 13 మందిని ఈ కేసులో నిందితులుగా పోలీసులు గుర్తించారు కిడ్నాప్ జరిగిన రోజే నరసరావుపేటలో అనిల్ రెడ్డిని అదుపులోకి తీసుకోగా ఈనెల 27వ తేదీన ముంబైలో బాదం మాధవరెడ్డి గడ్డం రఘురామిరెడ్డి గడ్డం నాగిరెడ్డి గడ్డం గోపిరెడ్డి గడ్డం ఇంద్రసేనారెడ్డి లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు మిగతా నిందితుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## ఉలవపాడు పంచాయతీలో 'సుపరిపాలన తొలిఅడుగు'లో టిడిపి శ్రేణులు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వ రరావు ఆదేశాల మేరకు ఉలవపాడు పంచాయతీలోని హైస్కూల్ సంఘంలో బుధవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభు త్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రతి ఇంటికి తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని తెలిపారు. తొలి ఏడాది జరిగిన సంక్షేమ అభివృద్ధిని గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు తొట్టెంపూడి మాల్యాద్రి, వార్డు మెంబర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు చిరుతోటి గిరిబాబు శివప్రసాద్, నాయకులు దార్ల కోటేశ్వరరావు, అమ్మనబ్రోలు మాధవ, గంటా కృష్ణ, దగ్గుమాటి రజిని కుమార్, దాసరి వెంకటరావు, పాలకీర్తి శ్రీనివాసులు బ్రహ్మానందం దామతోటి మధుబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలకై వినూత్న కార్యక్రమం: కిరణ్‌కుమార్‌రెడ్డి

### 5 నుంచి 'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం' ప్రారంభం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉద్యోగుల సమస్యలకై ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం' వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ ఆదేశాలతో ప్రకాశం జిల్లాలో ఆగస్టు 5వ తేదీన ఉద్యోగుల సమస్యలపై 'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం' కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వరకుమార్, రామన వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వరరావు కోశాధికారి రంగారెడ్డి, పట్టణ అధ్యక్షులు మోటార్ శ్రీనివాస్ రావు, కోశాధికారి ఏసురత్నం, తాలూకా అధ్యక్షులు సురేష్, అంకబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కొండమంజులూరులో పొలం పిలుస్తుంది

పంగులూరు, మేజర్‌న్యూస్: పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం కొండ మంజులూరు, కోటపాడు గ్రామాల్లో ఏవో సుబ్బారెడ్డి ఆధ్వ ర్యంలో సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి డి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత పొంది ఈకేవైసీ చేయించుకొని వారి జాబితా రైతు సేవ కేంద్రం వద్ద ఉన్నదని 221 మంది రైతు సేవలో కేంద్రంలో కలిసి ఈ కేవైసీ చేయించుకోవాలని తెలిపారు. పొలం కౌలుకు తీసుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా సంబంధిత పత్రాలతో వీఆర్వోలను కలిసి కౌలు కార్డులు తీసుకోవాల్సిందిగా, పంటల బీమా పథకంలో భాగంగా కంది పెసర, మినుము, పత్తి పంటలు ఈనెల 31 లోపు, వరి పంట ఆగస్టు 15 లోపు బ్యాంకులో లోన్ తీసుకునేవారు బ్యాంకులోను లోను తీసుకోకుండా ఉన్న రైతులు రైతు సేవ కేంద్రంలో కలిసి పంట సాగు ధృవీపత్రం తీసుకొని మీ సేవ కేంద్రంలో కలిసి బీమా చెల్లించాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో కొండమంజులూరు సొసైటీ అధ్యక్షులు బత్తుల వెంకట్రావు, కోటపాడు సొసైటీ అధ్యక్షులు రావుల సింగరకొండ నాయకులు చింతలసహదేవుడు, గడ్డం నాగేశ్వరరావు, వ్యవసాయ సహాయకులు పవిత్ర,రోజి రైతులు పాల్గొన్నారు.

## కురిచేడు రెవెన్యూ శాఖపై వార్తా కథనం అవాస్తవం

కురిచేడు, మేజర్‌న్యూస్: కురిచేడు 'రెవెన్యూ'లో అవినీతి బాగోతం అనే శీర్షికతో 30.07.2025న నీలగిరి వార్తా దినపత్రికలో ప్రచురించిన కథనంలో వాస్తవం లేదని కురిచేడు తహసీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. బాధితుడు కంభంపాటి మరియబాబు సర్వే నెంబర్ 246/2ఏలోని 0.02 సెంట్లలో వాటర్ ప్లాంట్ సర్వీసింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకున్నారని, దీనిపై పొజిషన్ సర్టిఫికెట్ కోసం మీకోసంలో పలుమార్లు అర్జీలు పెట్టుకున్నారని పేర్కొన్నారు. అర్జీ విషయంపై కార్యాలయ రికార్డులు పరిశీలించిన అనంతరం పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు వీలుపడదని కార్యాలయం నుంచి ఎండార్స్‌మెంట్ ద్వారా అర్జీదారునికి తెలియజేశామన్నారు. విచారణ అనంతరం పొజిషన్ సర్టిఫికెట్ అనేది హౌసింగ్ డిపార్టుమెంట్ కింద ఇళ్లు మంజూరైన లబ్దిదారులకు ఇళ్ల నిర్మాణానికి సొంత స్థలం మంజూరు చేస్తామని, సదరు భూమి ప్రభుత్వ భూమిగా ఉందని, అందులోనూ వ్యాపారా నిమిత్తం నిర్మించుకున్నందున పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు కుదరదని స్పష్టం చేశామన్నారు. అయితే అర్జీదారు ఎస్సీ కమిషన్, లోకాయుక్త, లోక్‌అదాలత్‌లో కూడా అర్జీలు సమర్పించాడని, విచారణ అనంతరం కురిచేడులోని మాదిగ పల్లెలో ప్రభుత్వం మంజూరు చేసిన సొంత గృహం ఉందని పరిశీలనలో తేలిందని వెల్లడించారు.

## జగన్‌రెడ్డికి పబ్లిసిటీ పిచ్చి

**మొదటి పేజీ తరువాయి** మరమ్మతులకు కూడా గత పాలకులు రూపాయి కూడా నిధులివ్వలేదని మంత్రి ఎద్దేవా చేశారు. 13 నెలల కూటమి ప్రభుత్వంలో హాస్టళ్లకు రూ.300 కోట్లతో అభివృద్ధి పనులు, నూతన భవనాలు నిర్మించడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారాల అజెండాగా, ప్రజలతో మమేకమై నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పని చేస్తున్నారని మంత్రి స్వామి అన్నారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నాయ కత్వంలో దర్శి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతు న్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: గుర్తుతెలియని మహిళా మృతదేహం ఈతముక్కల సముద్రం తీరం వెంట లభ్యమైనట్లు కొత్తపట్నం ఎస్సై వేముల సుధాకర్ తెలిపారు. బుధవారం ఉదయం తీరం వెంట దుస్తులు లేని మహిళ మృతదేహం స్థానికులు గుర్తించడంతో కొత్తపట్నం ఎస్సై కు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ సుధాకర్ తమ సిబ్బందితో హుటాహుటిన సంఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితి పరిశీలించి విషయాన్ని రెండో పతన సీఐ శ్రీనివాసరావుకు తెలిపారు. మృతి చెందిన మహిళ వయసు సుమారు 30 –35 సంవత్సరాల మధ్య ఉండవచ్చని తెలిసింది. ఆడమనిషి ఈతముక్కల గోల్డెన్ హేచరీ కు ఎదురుగా సముద్రం ఒడ్డుకు కొట్టుకొచ్చింది. ఈ మహిళను ఎవరైనా హత్య చేసి సముద్రంలో పడ వేశారా లేక ఆమె ఆత్మ హత్య చేసుకుందా అనేది తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. మృతదేహం ఆచూకీ తెలిసినవారు రెండో పట్టణ సీఐ ఎం. శ్రీనివాసరావు 9121102124, కొత్తపట్నం ఎస్సై వి.సుధాకర్ 9121102126 నెంబర్లకు ఫోన్ చేయాలని కోరారు.

# అక్రమ లేఅవుట్లను క్రమబద్ధీరించుకోవాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం అనధికార లే అవుట్లను క్రమబద్ధీకరణ కొరకు మరొక అవకాశం ఇచ్చిందని మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం మునిసిపల్ కార్యాలయంలో పట్టణ ప్రణాళికా విభాగం, రియల్టర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్ పథకాన్ని బిల్డర్స్, రియల్ వ్యాపారులు సద్వినియోగం చేసుకుని మునిసిపల్ శాఖ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ క్రయ విక్రయాలకు ఇబ్బందులు పడుతున్న లేఅవుట్ల యజమానులతో పాటు వ్యక్తిగతంగా ప్లాట్లు కొనుగోలు చేసుకున్న వారు క్రమబద్ధీకరణ చేసుకోవచ్చన్నారు. 2025 జూన్ 30 లోపు అనధికార లేఅవుట్లలో కొనుగోలు చేసిన



ప్లాట్లను రేగ్యులైజ్ చేసుకోవడానికి మరోసారి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం పేర్కొన్న విధంగా 90 రోజుల లోగా 2025 అక్టోబర్ 24 లోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్లాన్ అప్రూవల్ లేకుండా వెంచర్లు వేస్తే శాఖాపరమైన చర్యలు తెసుకుంటామని హెచ్చరించారు. టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ సువర్ణ కుమార్ మాట్లాడుతూ దరఖాస్తుదారులు పురపాలక శాఖ నిబంధనలకు అనుగుణంగా తమ ప్లాట్లను రేగ్యులైజ్ చేసుకునేందుకు పటిష్టమైన ఆధారాలు పురపాలక సంఘం వెబ్ సైట్ నందు లేదా టౌన్ ప్లానింగ్ విభాగం, మునిసిపల్ లైసెన్స్ టెక్నీకల్ పర్సన్స్ వారిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పట్టణంలో అనుమతులు లేని కట్టడాలను గుర్తించి యాజమానులకు నోటీసులు అందజేయాలని ప్లానింగ్ సెక్రటరీలకు ఆదేశించారు. ఈ సమావేశంలో ఎల్పీపి రంగారావు, రియల్టర్లు ఖాదర్, వీరారెడ్డి బ్రహ్మారెడ్డి, పల్నాటి భాస్కర్ రెడ్డి, ఐతా సుబ్బయ్య, శ్రీనివాసులరెడ్డి, వెంకటరెడ్డి, కాసుల గురవయ్య, అతీఫ్, నాగార్జున రెడ్డి, రోశయ్య, మునిసిపల్ సిబ్బంది, ప్లానింగ్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు కంది విత్తనాలు పంపిణీ

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని చినఆలవల పాడు, తక్కెళ్ళపాడు గ్రామాలలోని రైతు సేవ కేంద్రాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామాలలో సాగు చేస్తున్న పెసర, సజ్జ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ జైనులాబ్దిన్ మాట్లాడుతూ పెసరలో పల్లాకు తెగులు ఉన్నదని ముం దస్తుగా తెగులు సోకిన మొక్కలను పీకి పక్కన పడవేసి, ట్రైజోఫోస్ మందును పిచికారి చేసి తెగుళ్లను అరికట్టవ చ్చునని తెలిపారు. పంటలు సాగు చేసిన ప్రతి ఒక్క రైతు ఈ పంట యాప్ నందు ఎప్పటికప్పుడు పంటలను నమోదు చేయించుకోవాలని చెప్పారు. ప్రభుత్వం ద్వారా సబ్సిడీపై వచ్చిన కందులు, పచ్చి రొట్ట విత్తనాలను,మినికిట్స్ రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి కె.రాజశేఖర్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు భారతి, కిషోర్, రైతులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయకు ఉపరాష్ట్ర పదవి ఇవ్వాలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓ.వెంకటయ్య యాదవ్ సూచనల మేరకు, గిద్దలూరు నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షులు జంగాల బాలయ్య యాదవ్ మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి పదవికి మన దత్తాత్రేయకి అవకాశం ఇవ్వాలని బిజెపికి గిద్దలూరు నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షులు జంగాల బాలయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి కడిదం శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేస్తున్నారు. బిజెపికి సీనియర్ నేత బండారు దత్తాత్రేయ యాదవ్ కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము. రాష్ట్ర పదవికి రాజీనామా చేసిన జగదీష్ ధనకడు రాజీనామా చేయడంతో ఆ పదవికి మా దత్తాత్రేయని ఉపరాష్ట్రపతి పదవికి నియమిం చవలసిందిగా రాష్ట్రపతిని కోరారు. ఈ కార్యక్ర మంలో గిద్దలూరు నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షులు జంగాల బాలయ్య యాద వ్, ప్రధాన కార్యదర్శి కడిదం శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు ఎన్.పేరయ్య యాదవ్, గంగయ్య యాదవ్, వేల్పుల మహేంద్ర యాదవ్, ఎస్.అల్లూరయ్య యాదవ్, ఉమామ హేశ్వర రావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## రోటరీ ఆధ్వర్యంలో 455వ రక్తదానం

అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ సింగరకొండ ఆధ్వర్యంలో 455 వ రక్తదాన కార్యక్రమం బుధవారం జరిగింది. సింగరకొండ కు చెందిన మల్లవరపు భవాని రక్తహీనతతో బాధపడుతు అత్యవసరముగా బి పాజిటివ్ రక్తం ఎక్కించవలసినదిగా వైద్యులు సూచించారు. భవాని కుటుంబ సభ్యులు రోటరీ బ్లడ్ బ్యాంకు డైరెక్టర్ చుండూరి మురళీ సుధాకరరావుని సంప్రదించగా, స్థానిక మునిసిపల్ కార్యాలయం వద్ద పండ్ల వ్యాపారి షేక్ ఖాజావలి (52) ని ప్రోత్సాహించి రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో రోటరీ మాజీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య పాల్గొని రక్త దాత ఖాజావలిని , మురళీ సుధాకరరావుని అభినందించారు.

## సైబర్ నేరాలపై బ్యాంకులు పటిష్ట చర్యలు తీసుకోవాలి



చీరాల, మేజర్‌న్యూస్: అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను సైబర్ నేరగాళ్ళు నిరంతరం ఉపయోగించి కుంటూ సామాన్య ప్రజలను మోసం చేస్తున్నారని అయితే నేరాలు నియంత్రణకు బ్యాంకు మేనేజర్లు వారి బ్యాంకుల్లో భద్రతా నియమాలు సక్రమంగా పాటిస్తే చోరీలను కొంతవరకు అరికట్టవచ్చు అని డిఎస్పీ మొయిన్ అన్నారు. బ్యాంకింగ్ రంగంలో భద్రతా ప్రమాణాలను సక్రమంగా అమలు చేయాలన్న లక్ష్యంతో చీరాల పట్టణంలో స్థానిక బాపనమ్మ కళ్యాణ మండపంలో డిఎస్పి అధ్యక్షతన సైబర్ నేరాలు, దొంగతనాల నియంత్రణపై బ్యాంక్ మేనేజర్లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మొయిన్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు నకిలీ ఫోన్లు, ఎస్ఎంఎస్‌లు, ఫిషింగ్ మెయిల్స్ ద్వారా ఖాతాదారుల వ్యక్తిగత సమాచారం పొందుతు న్నారని వ్యక్తిగత వివరాలు వారి చేతిలోకి వెళ్లగానే ఖాతాల్లోని నిధులు ఖాళీ చేస్తారు అన్నారు. వీటిని అరికట్టేందుకు బ్యాంకులు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలి అన్నారు. అయితే బ్యాంకుల్లో సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా? వీడియో రికార్డింగ్ వ్యవస్థలు పనిచేస్తున్నాయా? అలారంలు, ఎమర్జెన్సీ బటన్‌లు స్థిరంగా పనిచేస్తున్నాయా? వంటి అంశాలపై వివరంగా ప్రశ్నించారు. బ్యాంకుల్లో 24 గంటలు పనిచేసే సీసీ కెమెరాలు తప్పని సరిగా ఉండాలి అన్నారు. ఈ సమావేశంలో పట్టణంలోని అన్ని ప్రముఖ బ్యాంకుల మేనే జర్లు, సీఐలు నాగభూషణం, శేషగిరి, ఎస్సైలు రాజ్యలక్ష్మీ, వెంకటేశ్వర్లు, జనార్ధన్, చంద్రశేఖర్ తో పాటుగా పలువురు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో దివ్యాంగులకు వసతులు కల్పించాలి

చీరాల మేజర్, మేజర్‌న్యూస్: చీరాల డివిజన్ పరిధిలోని ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్‌లలో దివ్యాంగులు ఫిర్యాదు చేయటానికి వచ్చినప్పుడు వారికి అనుకూలమైన వాతావరణం కల్పించి వీల్ చైర్లు, ర్యాంపులను ఏర్పాటు చేయాలని కోరిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి నాయకులు మహమ్మద్ మొయిన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా మాట్లాడుతూ అనేక



సందర్భాల్లో స్టేషన్ ఇన్చార్జిలకు వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం లేదని చెప్పారు. పోలీస్ స్టేషన్‌లలో దివ్యాంగులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని తెలియపరిచిన వీల్ చైర్లను, ర్యాంపులను ఏర్పాటు చేయకపోగా ఐజి ఇచ్చిన ఉత్తర్వులు కూడా పట్టించుకోలేదు ఇది జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయటమే అన్నారు. వీల్ చైర్లు, ర్యాంపులకు నిధులు కావాల్సి ఉన్నా బాపట్ల జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వారి కార్యాలయానికి తెలియ పరచి నట్లయితే నిధులను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటికైనా చీరాల డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లలో వీల్ చైర్లు మరియు ర్యాంపులను ఏర్పాటు చేసే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి ఎస్.రమేష్, బాపట్ల జిల్లా అధ్యక్షులు ఇరుపని వెంకటేశ్వర్లు, పఠాణం అనిల్ నాయుడు, గుడిపాటి రవితేజ తదితరులు పాల్గొన్నారు.



## గిద్దలూరు బిజెపి బూత్ అధ్యక్షుల సమావేశం

గిద్దలూరు మేజర్ న్యూస్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మాధవ్ ప్రకాశము జిల్లా పర్యటన లో భాగంగా ఆగస్ట్ నెల 7 వ తేది రాష్ట్ర పార్టీ నిర్ణయించిన దృష్యా గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణ బీజేపీ బూత్ అధ్యక్షుల సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె వి నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు జిల్లా పర్యటన విజయవంతం చేయడం లో గిద్దలూరు పట్టణ బూత్ కమిటీల అధ్యక్షులు తమ తమ బూత్ ల పరిధి లో పార్టీ నాయకులు కార్యకర్తలు ఒంగోలు సమావేశానికి హాజరు అయ్యే విధంగా చూడాలని సూచించడం జరిగింది. కార్యక్రమంలో భవ నాసి వెంకట రామాంజనేయులు, గర్రె శ్రీధర్, కొప్పరపు వెంకటేశ్వర్లు,చంద్ర మోహన్,రా చర్ల కాసులు,గుమ్మా రాముడు, వీర చక్రం,ప్రవీణ్ గౌడ్,శేఖర్, జె శ్వేత, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఏపిజిబి సేవలు సద్వినియోగం చేసుకోండి

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ అందిస్తున్న పీఎంజేజేవై, సురక్ష బీమాయోజన, జీవన జ్యోతి, అటల్ పెన్షన్ యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ డి.పోతురాజు కోరారు. బ్యాంకు సేవలపై బుధవారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ అధికారులు మండలంలోని మున్నంవారిపాలెం గ్రామంలో బ్యాంకు ఖాతాదారులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ పోతురాజు మాట్లాడుతూ ఏపీజీబీ బ్యాంకులో సభ్యత్వం ఉన్న ప్రతి ఖాతాదారుడు బ్యాంకు యందు ఏ ఏ సేవలు అందుబాటులో ఉన్నాయో తెలుసుకోవాలన్నారు. ఎస్ఎంఎస్ చార్జీలు, ప్లాటినం డిబేట్ కార్డు ఉచితంగా ఇస్తామన్నారు. ఏపీజీవీబీ ద్వారా రైతులకు, స్వయం ఉపాధి పథకాలకు రుణాలు అందిస్తున్నామని తెలిపారు. కరెంట్ ఖాతా సంబంధించి నగదు నిర్వహణ చార్జీలు కూడా ఉచితంగా ఉంటాయన్నారు. మొబైల్, ఇంటర్నెట్, బ్యాంకింగ్ సౌకర్యం ఉంది. డిపాజిట్లపై నామినేషన్ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ఈ కుక్కల వెంకటేశ్వర్లు రెడ్డి, మునిరత్నం సునీత, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పట్ల అవగాహనతో ఉండాలి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి సైబర్ నేరాల పట్ల తప్పని సరిగా అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని అడవులదీవి ఎస్సై బత్తుల బాబురావు విద్యార్థులకు సూచించారు. బుధవారం ప్రజ్ఞం హైస్కూల్ నందు గుడ్ టచ్-బేడ్ టచ్ సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు, దుష్పరిణా మాలు, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ బాబురావు మాట్లాడుతూ ఫోక్సో చట్టాలు, స్వయ రక్షణ పద్ధతులు, ఈవ్టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు, మహిళలపై జరిగే నేరాలు, సమాజంలో యువత ఎదుర్కొంటున్న సవాళ్లు గురించి విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: సామాజిక అంశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని నిజాంపట్నం ఎస్సై కే .తిరుపతిరావు విద్యార్థులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న నేరాలు, రోడ్డు ప్రమాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్ధాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుపతి రావు మాట్లాడుతూ సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, చట్టాలపై విద్యార్థులకు అవగా హన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళల జీవనోపాధికి చర్యలు చేపట్టాలి

## సబ్సిడీ యూనిట్లపై అవగాహన కల్పించాలి: కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్వయం సహాయక సంఘాల మహిళలకు స్థిరమైన జీవనోపాధి కల్పించే లక్ష్యంతో సూక్ష్మ రుణ ప్రణాళిక ఏసిఎల్‌పి పథకాలు అమలు చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా డిఆర్డిఏ, వ్యవసాయ, పశు సంవర్ధక, సెరికల్చర్, చేనేత, జౌళి శాఖ, పరిశ్రమలు, ఉద్యాన శాఖ, ఎల్‌డిఎం తదితర శాఖల అధికారులతో సమావేశమై స్వయం సహాయక సంఘాల మహిళలకు స్థిరమైన జీవనోపాధి కల్పించుటకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో స్వయం సహాయక సంఘాల మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేలా, స్థిరమైన జీవనోపాధి కల్పించేలా ఏపి శాఖలలో సబ్సిడీ యూనిట్స్ అమలు చేస్తున్నారో వారికి అవగాహన కల్పించి యూనిట్స్‌ను వారికి అందచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మొత్తం 45,297 స్వయం సహాయక సంఘాలు ఉండగా, 4,46,026 మంది సభ్యులు ఉన్నారని, వీరి జీవన ప్రమాణాలు మెరుగు పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి నారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవికుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా సెరికల్చర్ అధికారి సంజయకుమార్, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాసరావు, ఎల్డిఎమ్ రమేష్ కుమార్, జిల్లా చేనేత జౌళి శాఖాధికారి, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ పాల్గొన్నారు.

# చంద్రన్న పాలనలో అభివృద్ధి పరుగులు పెడుతుంది



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చంద్రన్న పాలనలో అభివృద్ధి పరుగులు పెడుతుందని బాపట్ల వాణిజ్య విభాగ ఉపాధ్యక్షుడు, శ్రీ సీతారాముల ఆలయ ధర్మకర్త మోటుమర్రి రామసుబ్బారావు అన్నారు. మండలంలోని చిన్నగంజాం గ్రామంలో బుధవారం మోటుమర్రి రామసుబ్బారావు అధ్వర్యంలో సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కూటమి పాలనలో సంవత్సరం కాలంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మోటుమర్రి రామసుబ్బారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది తిరగక ముందే పల్లెల్లో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోందన్నారు. భవిష్యత్తులో మరిన్ని అభివఅద్ధి పనులు ద్వారా చంద్రన్న మార్క్ పాలనను ప్రజలు చూడనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు కోటా శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పాటిమీదపాలెంలో సుపరిపాలనలో తొలిఅడుగులో ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణం 1వ వార్డ్ నందు పాటిమీద పాలెంలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటి ఇంటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్ని కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందిస్తూ వారి సమస్యల గురించి సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్. విజయ్‌కుమార్ అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మన్నం ప్రసాద్, టౌన్‌పార్టీ అధ్యక్షులు ముప్పూరి చల్లమయ్య, క్లస్టర్ ఇంచార్జి కాట్రగడ్డ రమణయ్య, యూనిట్ ఇంచార్జి ములే పాపిరెడ్డి, గంగుల శివపార్వతి, గొల్లపూడి సుబ్బారావు, యడ్లపల్లి రాంబ్రహ్మం, గంగారావు, గొల్లపూడి కోటేశ్వరరావు, తాతినేని రాము, నాగరాజు, గోపి, గోగినేని శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గుమ్మానికి చంద్రన్న సంక్షేమం



పామూరు, మేజర్‌న్యూస్:తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను ఇంటి గుమ్మానికి తీసుకెళ్లే యాత్ర పామూరులో వేగంగా కొనసాగుతోంది. బుధవారం పట్టణంలోని 267వ బూత్ పరిధిలో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు ప్రజల్లోకి నేరుగా వెళ్లారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబు, ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రభుత్వ పథకాలు అభివృద్ధి కృషి గురించి అవగాహన కల్పించారు. చంద్రబాబు పాలన వల్ల మైనారిటీలు, మహిళలు, రైతులు, విద్యార్థులు ఎలా లబ్ధి పొందుతున్నారో వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది కేవలం ప్రచారం కాదు చంద్రన్న పాలన ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతా యాత్ర అన్నారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెచ్చిన అభివృద్ధి పామూరు ముఖచిత్రాన్నే మార్చుతుందన్నారు. ప్రతి గుమ్మానికీ చంద్రబాబు సంక్షేమ పథకాలను వినిపించేందుకు బూత్ స్థాయి ప్రచారం ప్రారంభమైంది అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్లవరంలో 'సుపరిపానలో తొలి అడుగు'లో ఎరిక్షన్‌బాబు





పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని మల్లవరం గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో యర్ర గొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. సుపరిపాలనలో భాగంగా ఏడాది పాలనలో ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని, సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్రం ప్రయాణిస్తుందని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లు, మండల టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంక్షేమ ప్రభుత్వ సుపరిపాలన

### - టిడిపినేత మన్నేపల్లి శ్రీనివాసులు -

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి సంక్షేమప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నట్లు మండల టిడిపి ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు అన్నారు. బుధవారం తెలుగుదేశం అధిష్టానం పిలుపు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కుఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు మండలంలోని పెదరాజుపాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం ఎన్నికల హామీలు అమలు గురించి కరపత్రాలు అందించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి సంక్షేమ పథకాలు అమలుచేస్తూ దేశానికి ఆదర్శంగా సుపరిపాలన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అందిస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు బోయళ్లనారాయణరెడ్డి, ముప్పాళ్ల నరసింహరాజు, పోకల మాల్యాద్రి, దాసరి మల్లికార్జున, రేనాటివెంకటేశ్వర్లు (ఆర్.వి) దరిశి ఆదినారాయణ, వరికూటి హనుమంతు, టి.వెంకటేశ్వర్లు, వి.వెంకట నారాయణ, పలువురు టీడీపీ నాయకులు, స్థానిక కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కుర్చీలు బహూకరించిన రోటరీ సభ్యులు

మార్టూరు, మేజర్ న్యూస్: విజయనగరం కాలనీ ఎంపీపీ స్కూల్‌లో 30 మంది పిల్లలకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, 4 కుర్చీలు బహూకరించారు.



ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎం ఈఓ వస్త్రం నాయక్, స్కూల్ హెడ్ మేడం, రోటరీ క్లబ్ అధ్యక్షులు మాదాల సాంబశివ రావు, కార్యదర్శి చెరుకూరి నాగేశ్వరావు, అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి, సీనియర్ రొటేరియన్ కోయిలమూడి హనుమంతరావు, చెరుకూరి అంజిబాబు, స్కూల్ టీచర్స్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# చెక్ డ్యామ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎరిక్షన్‌బాబు



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఓబులక్కపల్లి గ్రామంలోని తీగలేరు వాగుపై నామ్ ఫౌండేషన్ సహకారంతో కోటి రూపాయల విలువతో చెక్ డ్యామ్ ఏర్పాటుకు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఈ చెక్ డ్యామ్ నీటి నిల్వ ద్వారా ఎంతో ఉపయోగకరమైనదని తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వారికి ఎరిక్షన్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ఫౌండేషన్ సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా అరికట్టాలి: షేక్ అబ్దుల్ గఫార్




కనిగిరి, మేజర్‌న్యూస్: మానవ అక్రమ రవాణా ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద సవాలుగా మారిందని మున్సిపల్ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి బి.రూపశ్రీ నేతృత్వంలో బుధవారం బంగారు బాల్యం కమిటీ, మండల న్యాయ సేవాధికార సంస్థ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్, సార్డ్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాను వ్యతిరేకించాలని 'మానవ అక్రమ రవాణా అరికట్టడాం – మానవ త్వాన్ని నిలబెట్టుదాం' అనే నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పిల్లలు, మహిళల అక్రమ రవాణాపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని చెప్పారు. మానవ అక్రమ రవాణా అరికట్టి మానవ హక్కులను కాపా డుదామని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు. నిరక్ష్య రాస్యత కూడా అక్రమ రవాణాకు కారణమని అభిప్రా యపడ్డారు. ఆడపిల్లల అక్రమ రవాణా, మిస్సింగ్ కేసులు పెరగటం ఆందోళన కలిగి స్తోంద ని చెప్పా రు. మానవ అక్రమ రవాణాను అరికట్టేం దుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళల రక్షణ కోసం శక్తి యాప్‌ను రూపొం దించారాని, ప్రతి మహిళ తమ స్మార్ట్ ఫోన్లో ఈ యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలని, ఎలాంటి ఆపద వచ్చినా పోలీస్ 100, ఒన్ నేషన్ ఒన్ నెంబర్ 112, చైల్డ్ హెల్ప్ లైన్ 1089కు కాల్ చేసి సహాయం పొందవచ్చుని తెలిపారు. కార్యక్రమం లో స్టాటిటికల్ ఆఫీసర్ పిల్లి రమణా రెడ్డి, కనిగిరి పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ భాస్కర్ రావు, బంగారు బాల్యం కమిటీ సభ్యులు గుడ్ హెల్ప్ ఫౌం డేషన్ రమేష్ బాబు, జీవన్ అండ్ జీడికె ఫౌండేషన్ కోఆర్డినే టర్ నవకుమార్, సార్డ్ ప్రతినిధులు ఎలీషా, పవన్, గుడ్ హెల్ప్ ప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.




## అన్నదాత సుఖీభవకు కేవైసి తప్పనిసరి

రేపల్లె, మేజర్‌న్యూస్: అన్నదాత సుఖీభవ పథకానికి కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి మహేష్ బాబు రైతులకు సూచించారు. మండలంలోని మోర్లవారిపాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తమ గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా ఈ–క్రాప్ లో పంటలు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు. వరి పంటకు సంబంధించి ఇన్సూరెన్స్ ప్రీమియంను ఆగస్టు 15 లోపు సి.ఎం.ఎస్.సి కేంద్రాలలో చెల్లించాలన్నారు. రైతు సేవ కేంద్రంలో అన్నదాత సుఖీభవ అర్హుల జాబితా ఎన్ పిసిఐ లింక్ జాబితా ప్రదర్శించబడుతుందని తెలిపారు. రైతులు ఆ జాబితాలను పరిశీలించి, లింక్ లేని వారు తక్షణమే తమ బ్యాంకులో ఎన్ పిసిఐ లింక్ చేయించుకోవాలని చెప్పారు. లింకు కాని వారు పోస్ట్ ఆఫీసులో కొత్తగ ఎకౌంటును తీసుకోవాలని కోరారు. కేవైసీ చేయించుకున్న రైతులకే అన్నదాత సుఖీభవ నిధులు జమ అవుతాయని ప్రతి రైతు సమీప రైతు సేవ కేంద్రానికి వెళ్లి తక్షణమే కేవైసీ పూర్తి చేసుకోవాలి అని సూచించారు. ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవతో పాటు పీఎం కిసాన్ నిధులు విడుదల చేయనున్నట్లు రైతులకు వివరించారు.




## ఈ క్రాఫ్ నమోదు చేయించుకోవాలి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ఖరీఫ్ లో వరి సాగు చేసిన రైతులు తమ పంటలను ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ సాగర్ తెలియజేశారు.పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం వరహాపురం,బలిజేపల్లి గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి సస్యరక్షణ చర్యలు వ్యవసాయ అధికా రుల సూచన మేరకు చేసుకోవాలన్నారు.రసాయన ఎరువు లు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఏఈవోలు రైతులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లు బిగించొద్దంటూ కరపత్ర ప్రచారం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మా ఇళ్లకు విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించ వద్దంటూ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం సంతనూతలపాడు లో కరపత్ర ప్రచా రాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుతం అధికారంలో ఉన్న టిడిపి పార్టీ గత వైసిపి పాలనలో స్మార్ట్ మీటర్లు బిగిస్తుంటే వాటిని పగలగొట్టమని పిలుపుని చ్చారని ఈ సంద ర్భంగా గుర్తు చేశారు. వారు అధికారంలోకి వచ్చిన తరువాత వారే స్మార్ట్ మీటర్లు బిగిం పుకు పూనుకున్నారని తెలిపారు. స్మార్ట్ మీటర్ల వల్ల వినియోగదారుల పైన అధిక భారం మోపుతారని ఆయన అన్నారు. స్మార్ట్ మీటర్లు బిగించడానికి మీ ఇళ్లకు వచ్చినపుడు బిగించకుండా అడ్డుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఆగస్టు 5న విద్యుత్ కార్యాల యాల ఎదుట జరుగు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్ర మంలో జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు కోడాటి కోటేశ్వరరావు, సిఐటియు మండల నాయకులు పి.శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

# ఇండోసోల్‌కు పొలాలు ఇవ్వం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఇండోసోల్ ప్రాజెక్ట్ వ్యవసాయ భూములు ఇచ్చేది లేదని ఉలవపాడు మండలంలోని కరేడు రైతులు అధికారులకు స్పష్టం చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో రైతుల అభిప్రా యాలను సేకరించారు. గతంలో కరేడులో జరిగిన గ్రామ సభలో భూసేకరణకు వ్యతిరేకించిన రైతుల్లో 1210 మందికి రెవెన్యూ అధికారులు మరో మారు అభిప్రాయ సేకరణకు పిలిచారు. నోటీసులు అందుకున్న రైతుల్లో 623 మంది రైతులు తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి వ్యవ సాయ భూములు ఇండోసోల్ పరిశ్రమకు ఇవ్వటం తమ కు ఇష్టం లేదని తహాశీల్దార్ కు స్పష్టంగా చెప్పారు.కరేడు గ్రామపంచాయతీలోని కొద్ది మంది రైతులు మాత్రమే త మ భూములను ఇండో సోల్ పరిశ్రమకు ఇస్తామని తెలిపింది. మండల తహాశీల్దార్ టి.శ్రీనివాస రావుతోపాటు భూసేకరణ కందుకూరు డివిజనల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎన్ రాజశేఖర్ డిప్యూటీ తహాశీల్దార్ హసీనా, ఆర్ఐ వహీద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అధికారుల విచారణ సందర్భంగా ఎలాంటి గొడవలు జరగకుండా నివారించ డానికి పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. కందుకూరు డిఎస్పి సిహెచ్ సుబ్రహ్మణ్యం గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.




## పెదకళ్ళగుంట్ల, జళ్ళపాలెం గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

కొండెపి, మేజర్‌న్యూస్: మండలంలోని పెదకళ్ళగుంట్ల, జళ్ళపాలెం గ్రామాలలో వ్యవసాయ అధికారి, యం.మాల్యాద్రి ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా అన్నదాత సుఖీభవ, పియం కిసాన్ పథకం కింద ఆగస్టు రెండవ తేదీన రైతు సోదరులకు తమ బ్యాంకు ఖాతాలో మొదట విడత రూ.7వేలు జమచేయడం జరుగుతుందన్నారు. మండల పరిధిలో 211 మంది రైతుల బ్యాంకు ఖాతాలు సరిగా లేనట్లు గుర్తించడం జరిగిందన్నారు. వారు వెంటనే దగ్గరలోని పోస్ట్ ఆఫీసులో అకౌంట్ ఓపెన్ చేసుకుంటే లేదా తమ ఆధార్ నంబర్‌ను బ్యాంకు ఖాతాకి లింక్ చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.




## పోతలపాడు, కందలపల్లి గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పోతలపాడు, కందలపల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి ఈ.జ్యోత్స్న దేవి పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పంటల బీమా పథకానికి ఈ నెల 31వ తేదీ ఆఖరి తేదీగా ఉన్నందున రైతులు పంటల బీమా చేయించుకోవలసినదిగా తెలియజేశారు. రైతు సేవ కేంద్రాలలో సిబ్బంది ద్వారా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని రైతులకు సూచిం చారు. ప్రతి ఒక్క రైతు వారి ఖాతా నెంబర్లో ఉన్నటు వంటి సర్వే నంబర్లు అన్ని పంట సాగు చేసిన, చేయకపోయి బీడుగా ఉంచుకున్న భూములను కూడా నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. ఉద్యానవన పంటలు సాగు చేసే రైతులందరూ పథకాలను వినియోగించుకోవాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి డి.రమేష్, గ్రామ ఉద్యాన శాఖ అధికారి సాయిరాం, యంపిఇఓ రాధ, వెటర్నరీ అసిస్టెంట్ గురవయ్య, పోతలపాడు, కందలపల్లి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఇనాక్టివ్ అన్నదాతల జాబితా విడుదల



పామూరు, మేజర్‌న్యూస్: రైతుల బాగోగులు ఎవరికంటే తెలుగుదేశం పార్టీకి ముఖ్యమని చాటుతూ బొట్లగూడూరు పంచాయతీ పరిధిలోని అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించిన ఇనాక్టివ్ లబ్ధిదారుల జాబితాను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి బుధవారం రైతు సేవ కేంద్రం వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ ఆధార్‌తో లింక్ కాని బ్యాం క్ ఖాతాల వల్ల ఎంతోమంది రైతులు ప్రభుత్వ పథకాల నుంచి లబ్ది కోల్పోతున్నార న్నారు. ఈ విషయాన్ని తేలికగా తీసుకోకుండా వెంటనే అప్రమత్తం అయ్యా లింకేజీ పూర్తి చేయాల న్నారు.రైతన్న లకు ప్రభుత్వం ప్రకటించే ప్రతి రూపాయి వారికే చేరాలని తెలుగుదేశం పార్టీ పట్టుదలగా ఉందన్నారు. అందుకే మేము ముం దుగా ఈ జాబితాలను బహిర్గతం చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శి కృష్ణమూర్తి, అగ్రికల్చర్ అసిస్టెంట్ సుస్మిత, వెటర్నరీ అసిస్టెంట్ విజయదుర్గ పాల్గొన్నారు.

## వెలుగువారిపాలెం పాఠశాలలో ఎంఈవో తనిఖీలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వెలుగువారి పాలెం ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ జీ.సుబ్బయ్య సంద ర్శించారు. పాఠశాలను సందర్శి ంచి రెండవ తరగతి విద్యార్థుల కు తెలుగు వాచకం పాఠాలను బోధించాడు. పాఠశాలలో రికార్డులను పరిశీలించి ఉపా ధ్యాయులకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పోలంరెడ్డి సుబ్బారెడ్డి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## రైతులు సమస్యలు తీర్చడానికే పొలం పిలుస్తుంది

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: రైతులు సమస్యలు తీర్చడానికే పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల.వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ అన్నారు.బుధవారం మండలంలో సంతరావూరు, గోనసపూడి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి అధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశించి రైతులకు పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకంలో అర్హులైన ప్రతి రైతు ఇకేవైసి చేయించుకుని వారి బ్యాంకు ఖాతా నంబర్ ను ఎన్ పీసీఐ యాక్టివ్ చేసుకోని యాక్టివ్‌లో వుంచాలన్నారు. అలాగే రైతులు విత్తనాలు కొనుగోలు చేసేప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ

పిట్టలవానిపాలెం మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పిట్టువారిపాలెంలో చందోలు ఎస్సై వెంకట శివకుమార్ స్థానిక గ్రామస్తులకు నేర నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామంలో యువత చెడు దారిన పట్టకుండా గ్రామస్తులు అందరూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వాడకంపై నిఘా ఉంచాలన్నారు. ఎలాంటి సంఘవిద్రోహక అవాంఛనీయ చర్యలు చేపట్టడానికి వీలు లేదని ఎస్సై తెలిపారు. సెల్ ఫోన్ మూలంగా ఎక్కువగా సైబర్ నేరాలు అధికమవుతున్నాయని, సైబర్ నేరాలపై అందరూ దృష్టి సారించాలని ప్రజలకు వివరించారు. మహిళల పట్ల అగౌరవంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, చందోలు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## మంచి స్పర్శ.. చెడు స్పర్శలపై అవగాహన

పిట్టలవానిపాలెం మేజర్‌న్యూస్ : మండలంలోని మంతెనవారిపాలెం జడ్పీ స్కూల్ లో చందోలు ఎస్ఐ ఎం.వి శివకుమార్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సర్కిల్ సీఐ హరికృష్ణ సూచనలతో విద్యార్థులకు మంచి స్పర్శ చెడు స్పర్శ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ మత్తు పదార్థాలు వాడటం వలన వచ్చు దుష్ప్రభావాల గురించి తెలియజేస్తూ అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేస్తూ ఎవరైనా ఇలాంటి అలవాట్లకు పాల్పడితే వారిపై కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని, తల్లిదండ్రులకు వెంటనే తెలియపరచాలని స్కూల్ ఆవరణలో పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెట్రోలు బంకు, రేషన్ దుకాణాలు పరిశీలన

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని ఎంఎన్ఆర్ పెట్రోలు బంకును, రజానగరంలో రేషన్ దుకాణాన్ని తహసీల్దార్ బివి రమణా రావు పరిశీలించారు. ఫిల్లింగ్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నాణ్యతను, క్వాంటిటీలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. రజానగరంలో రేషన్ దుకాణాన్ని పరిశీలించి సమయ పాలన పాటించాలని, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. విఆర్‌ఓ చంద్రశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామాల అభ్యున్నతకు సర్పంచులు, ఎంపీటీసీలను, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు కలుపుకొని ముందుకు పోవాలని సంతనూతలపాడు ఎంపీపీ. బుడంగుంట విజయ పేర్కొన్నారు. సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశానికి ఎంపీపీ విజయ అధ్యక్షత వహించి అనంతరం ప్రసంగించారు. ఈ సమావేశాన్ని సంతనూతలపాడు ఎంపీడీవో. డి సురేష్ బాబు పర్యవేక్షించారు. గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులపై ముందుగా అధికారులు, కార్యదర్శులు సర్పంచులు ఎంపీటీసీలకు తెలియజేయాలని ఎంపీపీ విజయ కోరారు. ప్రతినెల మండలంలో నెలకు పేద వర్గాలకు రెండు కోట్ల 91 లక్షల రూపాయల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో సురేష్ బాబు వెల్లడించారు. ఎంపీపీ విజయ సూచనలను గ్రామాల అధికారులు పరిగణలోకి తీసుకోవాలన్నారు. మండలంలో గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడుం బిగించాలని ఎంపీడీవో సురేష్ బాబు కోరారు. మండలంలో 1360 మంది ఆధార్ కార్డులలో తప్పులు ఉన్నట్టు వారందరూ సరి చేసుకోవాలని సంతనూతలపాడు తహసీల్దార్ ఎస్.ఎల్. నారాయణ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇళ్ల స్థలాలకు పేద వర్గాలు దరఖాస్తులు దాఖలు చేసుకోవాలని తాహసిల్దార్ నారాయణరెడ్డి కోరారు. ప్రభుత్వం మూడు సెంట్స్ స్థలాన్ని




కేటాయించనున్నట్లు ఆయన తెలిపారు. రైతులు ఈ క్రాప్‌కు నమోదు చేసుకోవాలన్నారు. మండలంలో రేషన్ కార్డులు కొరకు ఇప్పటికే రెండు వేల దరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రభుత్వ ఆదేశాలు తదుపరి కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు తాహా సిల్దార్ నారాయణరెడ్డి వెల్లడించారు. ఇంకెవరైనా కొత్త రేషన్ కార్డులకు అర్హులు ఉంటే దరఖాస్తులు దాఖలు చేసుకోవాలన్నారు. సంతనూతలపాడు మండలానికి డిస్ట్రిక్ మినరల్ ఫండు కింద సిసి రోడ్లు సైడ్ కాలువలు తదితర వాటికి సంబంధించి 20 గ్రాములకు సంబంధించి 20 పనులకు గాను ఐదు కోట్ల రూపాయలను ఎమ్మెల్యే కోటా కింద మంజూరైనట్టు మండల పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ వీరాంజనేయులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ వర్కులకు టెండర్ పిలిచినట్లు త్వరలో ప్రారంభం కానున్నట్లు ఆయన తెలిపారు. పల్లె పండగ కింద మూడు కోట్ల 60 లక్షల రూపాయలు వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం జరిగినట్లు ఆయన తెలిపారు. మండలంలో జె. జె.ఎం కింద తక్కెళ్లపాడు, మంగమూరు, కామేపల్లి వారి పాలెం గ్రామాలకు త్వరలో ఇంటింటా కొళాయి కనెక్షన్లను ఇవ్వనున్నట్టు ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ మధుసూదన్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు పైపులు కూడా వచ్చినట్టు ఆయన తెలిపారు. మండలంలో వేములపాడు గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పనులలో అవినీతి అధికంగా ఉన్నట్టు వాటిపై చర్యలు గైకొనాలని సమావేశంలో వైస్ ఎంపీపీ. మండవ సులోచన తదితరులు ధ్వజమెత్తారు. వేములపాడు గ్రామానికి గతంలో లాగా కంటిన్యూగా ఆర్టీసీ బస్సు ట్రిప్పులను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. అదేవిధంగా తల్లికి వందనం ఎవరికైనా అర్హులకు లభించకపోతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసి దుంపా రమణమ్మ, వైస్ ఎంపీపీ ఎం.సులోచన, ఎంపీటీసీలు టి.సుజాత, కే.వెంకటేశ్వరరావు, ఎల్.నాగేశ్వరరావు, బడే వెంకట కృష్ణారెడ్డి, కె.సుబ్బారావు, సర్పంచులు దర్శి నాగమణి, జె.గౌతమి, ఈ. విజయలక్ష్మి, ఎన్.మల్లయ్య, ఎం.రామానాయుడు, బొడ్డు రామారావు, ఎంఈఓ డివెంకా రెడ్డి, మండల వెలుగు ఏపిఎం టి.బాబురావు, ఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో వాసంతి, అసిస్టెంట్ ఇంజనీర్లు వీరాంజనేయులు, మధుసూదన్ రావు, కరిముల్లా బాషా, రమణారెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి, పశువైద్యాధికారి కె.అనురాధ, డిప్యూటీ ఎంపీడీవో రమణమ్మ, మండల పరిషత్ ఏవో శారద, సిహెచ్ ఓ.మాధవరావు, విద్యుత్ సబ్ ఇంజనీర్ కృష్ణ, వ్యవసాయ శాఖ ఏఈఓలు సుబ్బారెడ్డి, వెంకట్రావు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం భూసేకరణ చర్యలు మానుకోవాలి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోనికరేడు భూసేకరణ వ్యవహారం ఒక కొలిక్కి వచ్చినట్టేనని ఓటిన పత్రికలో ప్రభుత్వం ఇచ్చిన వార్తపై కరేడు భూసేకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భూపోరాట కమిటీ జేఏసీ నాయకులు మిరియం శ్రీనువాసులు, బత్తుల వెంకట రమణా రెడ్డి,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.అజయ్ కుమార్, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆర్ మోహన్ పలువురు నాయకులు మాట్లాడుతూ ఈ నెల 4 తేదీ జరిగిన గ్రామ సభలో సెంటు భూమి కూడా ఇవ్వము, ఇంట్లు ఖాళీ చేసేదే లేదని ఏకగ్రీవంగా నిర్ణయిం చిందని ఈ సభలో సుమారు 5 వేల మంది గ్రామ ప్రజలు పాల్గొన్నారని, ప్రజాభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకొని వెనక్కి పోవలసిన ప్రభుత్వం తర్వాత దొంగ చాటుగా గ్రామసభ ఈనెల 26న మరొకసారి జరపాలని ప్రయత్నం చేసి, ప్రజల ఆందోళనతో వెనకడుగు వేశారు. ముగ్గురు గిరిజన మహిళల్ని తప్పుడు



కేసులు పెట్టి జైలుకు పంపించారు. నోటీసులు ఎదో తుతూమంత్రంగా 10మందికి ఇచ్చి,మరో కొంతమందికి ఫోన్లు చేసి, మండల తహసిల్దార్ కార్యాలయంలో ఈ తంతు నిర్వహిస్తు న్నారు. కలెక్టర్ చదువుకున్న ఐఏఎస్ అధికారి, కందుకూరు ఎమ్మెల్యే అబద్దాలు పత్రికలకు చెప్పటం అనేది వారి వృత్తికి కళంకం. 12, 13 వేల ఎకరాలు ఉండే కరేడులో ఎవరో కొద్దిమంది పనికిమాలిన మాటల విని సుమారు 50 ఎకరాలు, అది వివాదాస్పద భూమి ఇస్తే, దాన్ని హైలెట్‌గా చెప్పి నమ్మించి ఆ రకంగా చేయటం అనేది ఎంతవరకు ప్రజాస్వామ్యమని, ఈ సమావేశంలో అర్జీలు యిచ్చే ప్రజలే సాక్ష్యం. కడుపు కొట్టే వ్యవహారాన్ని ముక్తకంఠంతో కరేడు ప్రజలు ఖండిస్తున్నారు. పట్టుదలకు పోకుండా ఒక అడుగు వెనక్కి వేసి ప్రజల కోరికను మన్నించవలసిందిగా కోరుతున్నాము. కలెక్టర్ కరేడు రైతులకు ఎకరాకు 20 లక్షలు ఇచ్చేందుకు ఇండోసోల్ కంపెనీ అంగీకరించిందని,ఆక్వా సాగు భూములకు 3 లక్షల నుంచి 5 లక్షల వరకు అదనంగా ఇస్తామని ప్రకటించింది. 100 ఎకరాలు వరకు రైతులు ఇచ్చేందుకు అంగీకార పత్రాలపై సంతకాలు చేశారని,రైతుల భూ ములు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని రైతులతో మైండ్ గేమ్ ఆడటం సిగ్గుచేటని పేర్కొన్నారు. రైతులను ఉద్య మం నుండి దూరం చేసే ప్రభుత్వ చర్యలు మానుకోవాలని కోరారు. గతంలో కందుకూరు శాసనసభ్యులు టెంకాయ చెట్ల పాలెంలో జరిగిన ఏదాది సుపరిపాలన సభలో మీ జోలికి రాము మీ భూములు తీసుకోము, మీరేమీ అధైర్య పడవద్దు అని చెప్పారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో గ్రామ రైతులు మాలకొండా రెడ్డి, అజిత్ రెడ్డి, సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కే.నాంచార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎకానమి

APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

PREVIOUS QUESTIONS


[illegible]



[illegible]

## APPSC, TSPSC DSC SI of Police జనరల్ సైన్స్

1. ఫ్రిజ్ నుండి తీసిన ఆపిల్ కంటే పుచ్చకాయ ఎక్కువ సేపు చల్లగా ఉండటానికి కారణం?
   1. అది పరిమాణంలో పెద్దగా ఉంటుంది కాబట్టి ఎక్కువ పదార్థం కలిగి ఉంటుంది.
   2. అది ఎక్కువ విశిష్ట ఉష్ణం ఎక్కువగా ఉండే నీటిని కలిగి ఉంటుంది.
   3. వాతావరణంలో ఉండే వేడిని పరావర్తనం చేసే ఆకుపచ్చ రంగును ఎక్కువగా కలిగి ఉంటుంది.
   4. ఉష్ణాన్ని లోపలకు ప్రవేశింపనీయని దళసరి తొక్కను కలిగి ఉంటుంది.
2. కింది వాటిలో ఏ శబ్ద పౌనఃపున్యము సాధారణ మానవ చెవికి వినిపించదు?
   1. 25 2. 1200
   3. 15000 4. 30000
3. వెన్న తీసిన పాల యొక్క విశిష్ట సాంద్రత ఎంత?
   1. వెన్న తీయని పాలకంటే ఎక్కువ
   2. వెన్న తీయని పాలకంటే తక్కువ
   3. ఏమీతేడా ఉండదు
   4. విశిష్ట సాంద్రత నీటి కంటే తక్కువ
4. క్రింది వానిలో ఏది సమానమైన బరువును పోల్చినపుడు ఎక్కువ కెఫిన్‌ను కలిగి ఉంటుంది?
   1. కాఫీ బీన్స్ 2. తేయాకు
   3. కాఫీ చాక్లెట్ 4. మిల్క్ చాక్లెట్
5. ఒక శాంకవ కుప్పెలో ఉన్న జింక్‌కు హైడ్రాలిక్ ఆమ్లాన్ని కలిపి మండుతున్న అగ్గిపుల్లను కుప్పె ముఖ ద్వారం వద్ద ఉంచితే ఏం జరుగుతుంది?
   1. కుప్పెలోని వాయువు దహనం కావడం వల్ల




మంట అంటుకుంటుంది.
   2. అగ్గిపుల్ల ఆరిపోతుంది.
   3. అగ్గిపుల్ల మామూలుగా మండుతుంది
   4. అగ్గిపుల్ల బలహీనంగా మండుతుంది.క
6. అమెరికాలోని లిబర్టీ విగ్రహం ఆకుపచ్చ రంగులో ఉండడానికి కారణం?
   1. రాగి క్షయకరణము
   2. రాగి ఆక్సీకరణ చెందడం
   3. ఆకుపచ్చ పెయింట్ ఉపయోగించడం
   4. ప్రతి 30 ఏళ్ళకు ఒకసారి రంగు పాలిష్ వేస్తారు.
7. క్రింది వానిలో ఏ మొక్కల్లో పత్రహరితము ఉండదు?
   1. నాగజెముడు పొర (కాక్టస్)
   2. ఆర్కిడ్
   3. బంగారుతీగ (కస్కూట లేక డాడర్)
   4. అత్తిపత్తి
8. క్రింది వానిలో ఏది పుట్టుకతో వచ్చే వ్యాధి?
   1. సికిల్ సెల్ రక్తహీనత 2. కుష్ఠు
   3. పార్కిన్‌సన్ వ్యాధి 4. క్రోన్ వ్యాధి
9. కండర పుష్టికి అథ్లెటిక్ క్రీడాకారులకు ఇది కావాలి?
   1. అధిక కాలరీలు కలిగిన ఆహారం
   2. అధిక విటమిన్‌లు కలిగిన ఆహారం
   3. అధిక గ్లూకోజ్ కలిగిన ఆహారం
   4. అధిక ప్రోటీన్ కలిగిన ఆహారం
10. మానవ ఊపిరితిత్తిలోని శ్వాసనాళాలను మొత్తాన్ని విడదీసి పరిస్తే అది ఎంత విస్తీర్ణం అవుతుంది?
   1. పెద్ద స్టేడియం 2. టెన్నిస్ కోర్టు
   3. ఫుట్‌బాల్ మైదానం 4. చిన్న గది
11. ఒక చెక్కముక్క మరియు ఒక ఇనుపముక్కలను కింది వానిలో 15 నిమిషాల పాటు ఉంచి బయటకి తీసి స్పృశిస్తే ఏది చల్లగా ఉంటుంది?
   1. చెక్క 2. ఇనుము
   3. రెండూ చల్లదనములో సమానంగా ఉంటాయి
   4. వాతావరణంపై ఆధారపడి ఉంటుంది.
12. సున్నపురాయిని (కాల్షియం కార్బోనేట్) పరీక్ష నాళికలో ఉంచి సారాయి దీపంతో వేడిచేస్తూ, ఒక మండే అగ్గిపుల్లను పరీక్ష నాళిక ముఖం వద్ద ఉంచినపుడు ఏం జరుగుతుంది?
   1. మంట ఆరిపోతుంది
   2. అగ్గిపుల్ల మరింత ప్రకాశవంతంగా మండుతుంది
   3. అగ్గిపుల్ల అదే ప్రకాశంతో మండుతుంది
   4. అగ్గిపుల్ల ఆరిపోతుంది.
13. ముక్కిపోవటం ఒక
   1. క్షయకరణ చర్య 2. ఆక్సీరణ చర్య
   3. తటస్థీకరణ చర్య
   4. ఇచ్చిన సమాధానాలు ఏవీ కావు
14. వాహనాలకు ఉండే రియర్ వ్యూ మిర్రర్
   1. సమతల అద్దం
   2. పుటాకార అద్దం 3. కుంభాకార అద్దం
   4. సగం పుటాకార, సగం కుంభాకార అద్దం

జవాబులు :

1)2, 2)4, 3)1, 4)2, 5)1, 6)2, 7)3, 8)1, 9)4, 10)2, 11)311)2, 12)1, 13)2, 14)3